PRGI Reg No -“APTEL/26/A1193

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....

శుభోదయ

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 164 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, మంగళవారం - 04 - ఆగష్టు - 2026 , వెల రూ.5/-

# రవాణా శాఖలో అనవసర నిబంధనలు తొలగించండి

- సీఎం చంద్రబాబు

- తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని అధికారులకు చంద్రబాబు ఆదేశం
- ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులపై సమీక్ష
- రవాణా శాఖలో అనవసర నిబంధనలు తొలగించి, సేవలు సులభతరం చేయాలని సూచన
- పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశం
- వివిధ శాఖల పనితీరుపై ఆర్టీజీఎస్‌లో ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ



**నేటి శుభోదయ, అమరావతి :** రవాణా శాఖలో అనవసర నిబంధనలను తక్షణమే తొలగించాలని, టెక్నాలజీని పూర్తిస్థాయిలో ఉపయోగించి ప్రజలకు సులభతరమైన, అవినీతి రహిత సేవలు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్‌లో సోమవారం వివిధ శాఖల పని తీరుపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రవాణా శాఖలో చేపట్టాల్సిన సంస్కరణలపై సీఎం కీలక సూచనలు చేశారు. రవాణా శాఖలో సంస్కరణలకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 24 గంటల్లో డీమ్డ్ రిజిస్ట్రేషన్ విధానం, ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ ఏర్పాటు, ఫారం-5బీ వంటి పరీక్షల తొలగింపు ద్వారా అవినీతికి ఆస్కారం లేకుండా చూడవచ్చని తెలిపారు. ఈ చర్యలతో ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. దశలవారీగా ఈ ..

2

## కడప ఎయిర్‌పోర్ట్ లంచం కేసు

- మాజీ అధికారికి మూడేళ్ల కఠిన కారాగారం



- కడప ఎయిర్‌పోర్ట్ లంచం కేసులో సీబీఐ విచారణ
- 9 ఏళ్ల క్రితం కాంట్రాక్టర్ నుంచి రూ. 50,000 లంచం డిమాండ్ చేసిన వైనం
- రూ. 25,000 తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న సీబీఐ అధికారులు
- మాజీ ఏజీఎం శ్రీనివాసన్‌కు జైలు శిక్షతో పాటు రూ. 50,000 జరిమానా విధించిన కోర్టు

2

## కోర్టులో లొంగిపోయిన తమ్మినేని కుమారుడు.. బెయిల్ మంజూరు



- భూకబ్జా కేసులో కోర్టులో లొంగిపోయిన తమ్మినేని కుమారుడు చిరంజీవి నాగ్
- ఆరోగ్య కారణాలను పరిగణనలోకి తీసుకుని బెయిల్ మంజూరు చేసిన శ్రీకాకుళం కోర్టు
- ఈ కేసులో ఏ5గా చిరంజీవి, ఏ6గా తమ్మినేని సీతారాం, ఏ7గా ఆయన భార్య వాణిశ్రీ

2

## రాయలసీమ వనరులు తీవ్రంగా దోపిడీకి గురయ్యాయి : పీవీఎన్ మాధవ్



- రైజింగ్ రాయలసీమ కార్యక్రమంలో పాల్గొన్న మాధవ్
- ఈ ప్రాంతం నుంచి ఎంతో మంది సీఎంలు వచ్చారని వ్యాఖ్య
- రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచించాలని పిలుపు

2

## టీటీడీ ఆసుపత్రుల్లో మందుల కొనుగోళ్లలో భారీ అవినీతి

- లోకేశ్‌పై భూమన కరుణాకర్ రెడ్డి తీవ్ర ఆరోపణలు



- ఏపీలో అవినీతి తీవ్ర స్థాయికి చేరిందన్న హూమన
- టీటీడీని కూడా వదలకుండా పీడిస్తున్నారని ఆరోపణ
- ఎల్1 టెండర్ల పేరుతో అక్రమాలకు తెరలేపారన్న భూమన

**నేటి శుభోదయ, తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవినీతి తీవ్ర స్థాయికి చేరుకుందని వైసీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. ఈ అవినీతిలో మంత్రి నారా లోకేశ్ పాత్ర స్పష్టంగా ఉందని ఆరోపించారు. తిరుపతిలోని ప్రసిద్ధ స్విమ్స్, బర్డ్స్ ఆసుపత్రుల్లో ప్రాణరక్షక మందులు, వైద్య పరికరాల కొనుగోళ్లలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని విమర్శించారు. పవిత్రమైన ధార్మిక సంస్థ అయిన టీటీడీని కూడా వదిలిపెట్టకుండా ఇష్టమొచ్చినట్లు పట్టి పీడిస్తున్నారని ధ్వజమెత్తారు. శస్త్ర చికిత్సలకు అవసరమైన పరికరాల నుంచి పెద్ద పెద్ద యంత్రాల టెండర్ల వరకు తీవ్రస్థాయిలో గోల్‌మాల్ జరుగుతోందని విమర్శించారు. ఎల్1 టెండర్ల పేరుతో అక్రమాలకు తెరలేపారని, కంపెనీలతో ముందే లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకుని, తక్కువ ధరకు లభించే పరికరాలను టీటీడీకి ఎక్కువ ధరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు.

## ఆంధ్రప్రదేశ్‌లో మూగజీవాల హింస..

- పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి రష్మీ ట్వీట్



- ఎద్దులపై క్రూరత్వం అంటూ స్పందించిన యాంకర్ రష్మీ
- వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన రష్మీ
- జోక్యం చేసుకోవాలని పవన్ కల్యాణ్, అధికారులకు విజ్ఞప్తి
- ప్రభావశీలుర ప్రమేయంతో మూగజీవాలకు న్యాయం జరగడం లేదని ఆవేదన
- నందులను పూజిస్తూ ఇలా హింసించడం తగదని వ్యాఖ్య

**నేటి శుభోదయ, వైజాగ్ :** ప్రముఖ టెలివిజన్ యాంకర్, జంతు హక్కుల కార్యకర్త రష్మీ ఆంధ్రప్రదేశ్‌లో ఎద్దుల పట్ల క్రూరంగా ప్రవర్తిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎద్దులతో బలవంతంగా భారీ బరువులు మోయిస్తున్న దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటూ, ఇటువంటి అమానవీయ చర్యలను అరికట్టాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు పోలీస్, పశుసంవర్ధక, పర్యావరణ శాఖలను ట్యాగ్ చేస్తూ ఆమె ఒక పోస్ట్ చేశారు. "పోటీల్లో పాల్గొనేందుకు ఎద్దులకు శిక్షణ ఇవ్వాలని చాలామంది చెబుతుంటారు. అయితే శిక్షణ ఇచ్చే పద్ధతి ఇదేనా? ఇందులో క్రూరత్వం మీకు కనిపించడం లేదా? అవి కూడా ప్రాణం ఉన్న జీవులే కదా?" అని రష్మీ నిలదీశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆమె అధికారులకు విజ్ఞప్తి చేశారు....

2

## జగన్ డైరెక్షన్ లోనే అటవిక చర్యలు.. రాష్ట్రం నుంచి తరిమికొట్టే రోజు దగ్గరపడింది

- మంత్రి పార్థసారథి



- జగన్ అండతో వైసీపీ నేతలు దాడులకు పాల్పడుతున్నారన్న మంత్రి
- కర్నూలులో దళిత కుటుంబంపై వైసీపీ ఎమ్మెల్యే దాడి అమానుషం అని వ్యాఖ్యలు
- దళితులు, మహిళలపై దాడులు జరుగుతున్నా జగన్ మౌనం దారుణమంటూ విమర్శలు
- తప్పు చేస్తే సొంత నేతలనూ చంద్రబాబు మందలిస్తారని వెల్లడి
- అరాచక శక్తులను ఉపేక్షించం, చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

2

## అమరావతి ఐకానిక్ భవనాల నిర్మాణాలు గడువు ప్రకారం పూర్తి కావాలి

- మంత్రి నారాయణ



- ఐకానిక్ భవనాల నిర్మాణ పనులు పురోగతిపై నారాయణ సమీక్షా సమావేశం
- నిర్మాణాలు ఏయే దశల్లో ఉన్నాయో అధికారుల నుంచి తెలుసుకున్న నారాయణ
- వర్షాల కారణంగా నిర్మాణ పనులు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలన్న మంత్రి

2



## ఉరవకొండ వైసీపీ మాజీ ఎమ్మెల్యే అరెస్ట్

- నియోజకవర్గంలో భూఆక్రమణలు పెరిగిపోయాయంటూ ధర్నాకు పిలుపునిచ్చిన విశ్వేశ్వర్ రెడ్డి
- ధర్నాకు అనుమతి నిరాకరించిన పోలీసులు
- విశ్వేశ్వర్ రెడ్డితో పాటు మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ అరెస్ట్

2

# రవాణా శాఖలో అనవసర నిబంధనలు తొలగించండి

**మొదటిపేజీ తరువాయి..** సంస్కరణలను అమలు చేసేందుకు తాము ప్రణాళిక సిద్ధం చేశామని అధికారులు చెప్పగా, వీలైనంత త్వరగా అనవసర నిబంధనలను తొలగించి, ప్రజలకు ఇబ్బందులు లేని వ్యవస్థను రూపొందించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమీక్షలో రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులపై కూడా సీఎం సుదీర్ఘంగా చర్చించారు. ఎల్ నినో ప్రభావంతో తాగునీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని, ఈ సమస్యపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రిజర్వాయర్లలో నీటి లభ్యతను ఎప్పటికప్పుడు గమనిస్తూ, తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నందున కృష్ణా బేసిన్‌లోకి నీటి లభ్యత పెరిగే అవకాశం ఉందని, కృష్ణా, గోదావరి నదుల నుంచి వచ్చే వరద జలాలను సద్వినియోగం చేసుకునేలా సమర్థవంతమైన నీటి నిర్వహణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. వర్షాభావం కారణంగా భవిష్యత్తులో పశుగ్రాసం కొరత ఏర్పడే అవకాశం ఉందని, దీనికి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి నాణ్యతను తరచూ పరీక్షించాలని, ల్యాబ్ నివేదికలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కడప ఎయిర్‌పోర్ట్ లంచం కేసు

## - మాజీ అధికారికి మూడేళ్ల కఠిన కారాగారం




**మొదటిపేజీ తరువాయి..** కడప ఎయిర్‌పోర్ట్‌లో తొమ్మిదేళ్ల క్రితం నమోదైన లంచం కేసులో కర్నూలులోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఎయిర్‌పోర్ట్ మాజీ అధికారికి మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 50,000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది. వివరాల్లోకి వెళితే, కడప ఎయిర్‌పోర్ట్‌లో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఎయిర్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్)గా, తాత్కాలిక ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్‌గా పనిచేసిన ముకుందగిరి రంగాచారి శ్రీనివాసన్, ఓ కాంట్రాక్టర్‌ను లంచం డిమాండ్ చేశారు. ఆ కాంట్రాక్టర్‌కు రావాల్సిన పెండింగ్ బిల్లులను త్వరగా ప్రాసెస్ చేసేందుకు, అతని సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టకుండా ఉండేందుకు రూ. 50,000 లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై బాధితుడు సీబీఐని ఆశ్రయించడంతో 2015 జూలై 24న శ్రీనివాసన్‌పై కేసు నమోదైంది. అనంతరం, లంచంలో మొదటి విడతగా రూ. 25,000 నగదు తీసుకుంటుండగా సీబీఐ అధికారులు ఆయన్ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తన అధికారిక హోదాను దుర్వినియోగం చేసి లంచం డిమాండ్ చేసినట్లు సీబీఐ తన దర్యాప్తులో నిర్ధారించింది. ఈ కేసుకు సంబంధించి లోతైన దర్యాప్తు జరిపిన సీబీఐ, 2016 ఫిబ్రవరి 29న కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. సుదీర్ఘ విచారణ అనంతరం, తాజాగా సాక్ష్యాధారాలను పరిశీలించిన కర్నూలు సీబీఐ ప్రత్యేక కోర్టు.. శ్రీనివాసన్‌ను దోషిగా నిర్ధారిస్తూ పైవిధంగా శిక్ష ఖరారు చేసింది. ఈ మేరకు సీబీఐ ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించింది.

# కోర్టులో లొంగిపోయిన తమ్మినేని కుమారుడు.. బెయిల్ మంజూరు

**మొదటిపేజీ తరువాయి..** శ్రీకాకుళం జిల్లా చాపరం భూకబ్జా కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ స్పీకర్, వైసీపీ సీనియర్ నేత తమ్మినేని సీతారాం కుమారుడు వెంకట చిరంజీవి నాగ్ సోమవారం శ్రీకాకుళం కోర్టులో లొంగిపోయారు. విచారణ సందర్భంగా ఆయనకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. భూ కబ్జా ఆరోపణలకు సంబంధించిన కేసులో చిరంజీవి నాగ్‌ను ఏ5 (5వ నిందితుడు)గా చేర్చారు. ఈ క్రమంలో సోమవారం ఆయన కోర్టు ఎదుట హాజరయ్యారు. విచారణ సమయంలో, తన ఆరోగ్య పరిస్థితిని చిరంజీవి నాగ్ కోర్టుకు వివరించారు. ఆయన వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం, షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అనంతరం, ఈ నెల 10వ తేదీన జరిగే తదుపరి విచారణకు తప్పనిసరిగా హాజరు కావాలని చిరంజీవి నాగ్‌ను కోర్టు ఆదేశించింది. ఇదే కేసులో చిరంజీవి నాగ్ తండ్రి తమ్మినేని సీతారాం ఏ6 (6వ నిందితుడు)గా, ఆయన తల్లి వాణిశ్రీ ఏ7 (7వ నిందితురాలు)గా ఉన్నారు. ఒకే కేసులో మాజీ స్పీకర్ కుటుంబ సభ్యులు ముగ్గురూ నిందితులుగా ఉండటం గమనార్హం.

# రాయలసీమ వనరులు తీవ్రంగా దోపిడీకి గురయ్యాయి

## - పీవీఎన్ మాధవ్

**మొదటిపేజీ తరువాయి..** కర్నూలు రాయలసీమ విశ్వవిద్యాలయంలో సమర్థ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైజింగ్ రాయలసీమ' కార్యక్రమంలో బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సీమ ప్రాంత స్థితిగతులు, ఎదుర్కొంటున్న సవాళ్లు మరియు భవిష్యత్ కార్యాచరణపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాయలసీమ ప్రాంతం తీవ్ర వెనుకబాటుతనానికి గురైందని, ఇక్కడి ప్రాకృతిక, మానవ వనరులు దోపిడీకి గురయ్యాయని అన్నారు. ఈ ప్రాంతం నుంచి ఎందరో ముఖ్యమంత్రులు ప్రాతినిధ్యం వహించినప్పటికీ.. రాయలసీమ అభివృద్ధిలో ఎందుకు వెనుకబడిపోయిందో అర్థం కాని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వెనుకబాటుతనాన్ని అధిగమించేందుకు నాయకులు, మేధావులు ఒకే తాటిపైకి వచ్చి సీమ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచించాలని పిలుపునిచ్చారు. సీమ పురోగతి కోసం ఆయన 'ప్రజలు, పాడిపంటలు, పరిశ్రమలు, పర్యటకం, పర్యావరణం' విధానాన్ని సూచించారు. వచ్చే 20 ఏళ్లలో రాయలసీమను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దానిపై సమగ్ర డాక్యుమెంటరీని రూపొందించడమే కాకుండా, దాన్ని ఆచరణలో సాధించి తీరాలని అన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో మూగజీవాల హింస..

## - పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి రష్మీ ట్వీట్

**మొదటిపేజీ తరువాయి..** అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను ఉద్దేశిస్తూ ఆమె మరో పోస్ట్ చేశారు. "జంతువులపై జరుగుతున్న ఈ హింసను అరికట్టడంలో మీ సహకారం అత్యవసరం. అనేక సందర్భాల్లో ఇలాంటి ఘటనల వెనుక ప్రభావశీలురు ఉండటంతో మూగజీవాలకు న్యాయం జరగడం కష్టమవుతోంది. ఆలయాల్లో నందులను పూజిస్తూ, బయట వాటిపై ఇలాంటి పాశవిక చర్యలకు పాల్పడటం సరికాదు. ఇది సహాయం కోసం చేస్తున్న ఆర్తనాదం" అని ఆమె పేర్కొన్నారు. రష్మీ పంచుకున్న వీడియోలలో, గ్రామీణ ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు తెల్ల ఎద్దులతో భారీ పైపులు, సిమెంట్ దిమ్మెలను లాగిస్తున్న దృశ్యాలు ఉన్నాయి. ఆ భారమైన బరువును మోయలేక ఆ మూగజీవాలు తీవ్రంగా అవస్థలు పడుతున్నట్లు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. భారతదేశంలో జంతువుల పట్ల హింసను నిరోధించేందుకు 1960లో 'జంతు హింస' నిరోధక చట్టాన్ని రూపొందించారు.

# జగన్ డైరెక్షన్ లోనే అటవిక చర్యలు..

## రాష్ట్రం నుంచి తరిమికొట్టే రోజు దగ్గరపడింది - మంత్రి పార్థసారథి

**మొదటిపేజీ తరువాయి..** రాష్ట్రంలో వైసీపీ నేతలు సాగిస్తున్న అరాచకాలు, దౌర్జన్యాల వెనుక ఆ పార్టీ అధినేత జగన్ డైరెక్షన్ ఉందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ పెంచి పోషిస్తున్న రౌడీ మూకల ఆటవిక చర్యలతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని, ఆ పార్టీని రాష్ట్రం నుంచి తరిమికొట్టే రోజు దగ్గరపడిందని ఆయన హెచ్చరించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ నేతల దిగజారుడు రాజకీయాలపై విరుచుకుపడ్డారు. "ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం యువత భవిష్యత్తుకు బాటలు వేస్తుంటే, మరోవైపు ఐదేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేని వైసీపీ.. యువతను గంజాయి, రౌడీయిజం వైపు మళ్లించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోంది. కులాల మధ్య చిచ్చు పెట్టడం, విధ్వంసం సృష్టించడమే వైసీపీలో కొనసాగడానికి అర్హతగా మారింది. తప్పు చేసి దొరికిపోయాక, 'రాజకీయ కక్ష సాధింపు' అంటూ సోషల్ మీడియాలో ఏడవడం ఆ పార్టీకి అలవాటైంది" అని పార్థసారథి ఎద్దేవా చేశారు. కర్నూలు జిల్లాలో వైసీపీ ఎమ్మెల్యే, ఆయన అనుచరులు ఒక దళిత కుటుంబంపై బరిసెలు, మారణాయుధాలతో దాడికి పాల్పడడం హేయమైన చర్య అని మంత్రి తీవ్రంగా ఖండించారు. "ఒక దళిత సోదరి ఇంట్లోకి చొరబడి, ఆమె బట్టలు చించి అవమానించి, పైగా బాధితులే బట్టలు చించుకున్నారని సిగ్గులేకుండా ప్రచారం చేయడం వైసీపీ నీచ రాజకీయాలకు పరాకాష్ఠ. శ్రీకాకుళంలో మహిళా సీఐని అవమానించిన ఘటన నుంచి నేటి వరకు దళితులు, మహిళలపై వైసీపీ నేతల దాడులు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉన్నాయి" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 45 ఏళ్లు దాటిన గొర్రెల కాపరి మరణంపై జగన్ చేసిన వ్యాఖ్యలు, పేదల ప్రాణాలంటే ఆయనకున్న చులకన భావాన్ని, విపరీత మనస్తత్వాన్ని బయటపెట్టాయని అన్నారు. తమ పార్టీ నేతలు తప్పు చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు మందలించి సరైన మార్గంలో పెడతారని, కానీ జగన్ మాత్రం తన పార్టీ నేతల అరాచకాలకు అండగా నిలుస్తూ వారిని మరింత ప్రోత్సహిస్తున్నారని పార్థసారథి విమర్శించారు. "నా ఎస్సీ, నా బీసీ, నా మైనారిటీ అని ఎన్నికల ముందు నాటకాలు ఆడిన జగన్, ఇప్పుడు అదే దళితులు, బలహీన వర్గాలపై దాడులు జరుగుతుంటే ఎందుకు నోరు మెదపడం లేదు?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రాజ్యాంగ వ్యతిరేక శక్తులు ఎంతటివారైనా కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని, చట్టం తనపని తాను చేసుకుపోతుందని, దోషులకు కఠిన శిక్షలు తప్పవని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. ఇటువంటి అరాచక శక్తులను కూకటివేళ్లతో పెకిలించి వేస్తామని ఆయన గట్టిగా హెచ్చరించారు.

# ఉరవకొండ వైసీపీ మాజీ ఎమ్మెల్యే అరెస్ట్

**మొదటిపేజీ తరువాయి..** అనంతపురం జిల్లా ఉరవకొండలో వైసీపీ నేతల ఆందోళనలతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నియోజకవర్గంలో దౌర్జన్యాలు, భూ ఆక్రమణలు పెరిగిపోయాయని ఆరోపిస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు వైసీపీ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. అయితే శాంతిభద్రతల దృష్ట్యా ఈ ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో ఉద్రిక్తతకు దారితీసింది. ధర్నాను నిరోధించేందుకు ఉరవకొండలోని వైసీపీ కార్యాలయం వద్ద విశ్వేశ్వర్ రెడ్డిని అరెస్టు చేయడానికి పోలీసులు ప్రయత్నించగా, అక్కడే ఉన్న వైసీపీ శ్రేణులు మూకుమ్మడిగా పోలీసులను అడ్డుకున్నారు. పోలీసులు ఆయనను వాహనం ఎక్కించిన వెంటనే తీవ్ర ఆగ్రహంతో ఆందోళనకారులు ఆక్సిజన్ సిలిండర్లు, రాళ్లను రోడ్డుకు అడ్డంగా వేసి రాకపోకలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ, పోలీసులు విశ్వేశ్వర్ రెడ్డిని అతికష్టం మీద అరెస్టు చేసి గుంతకల్ వైపు తరలించారు. ఈ చర్యతో మరింత ఆగ్రహానికి గురైన వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉరవకొండ ప్రధాన రహదారిపై బైఠాయించి వాహనాల రాకపోకలను, ప్రజల రాకపోకలను అడ్డగించడంతో అక్కడ భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా శివరామిరెడ్డి కాలనీలో ఉన్న హిందూపురం వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఉరవకొండ ప్రాంతంలో భారీగా పోలీసులు మోహరించారు.

# అమరావతి ఐకానిక్ భవనాల నిర్మాణాలు గడువు ప్రకారం పూర్తి కావాలి - మంత్రి నారాయణ

**మొదటిపేజీ తరువాయి..** రాజధాని అమరావతి పరిధిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల నిర్మాణ పనుల పురోగతిపై పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఆర్‌డీఏ ఉన్నతాధికారులు, ఇంజినీర్లు, నిర్మాణ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో కలిసి పనుల తీరుతెన్నులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సమావేశంలో ఏజీఐసీఎల్ ఎండీ అభిషేక్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ గోపాల్‌రెడ్డితో పాటు పలువురు చీఫ్ ఇంజినీర్లు పాల్గొన్నారు. అమరావతి ల్యాండ్‌మార్క్‌లుగా నిలవనున్న అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్ల నిర్మాణ పనులు ఏయే దశల్లో ఉన్నాయనే వివరాలను నారాయణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా నిర్మాణాలు నిలిచిపోకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటూ పనులను నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు (టార్గెట్స్) ప్రకారమే రాజధాని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఎక్కడా నాణ్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కాంట్రాక్ట్ సంస్థలకు, అధికారులకు మంత్రి నారాయణ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## కొండలను తొలిచి కాలువగా మలిచిన "పోలవరం ఎడమ కాలువ"

**అమరావతి, నేటి శుభోదయ :**
కుమ్మరిలోవ వద్ద రెండు భారీ కొండలను ఛేదించి ఎడమ కాలువ నిర్మాణం, త్వరలో ఉత్తరాంధ్రకు పోలవరం జలాలు.ఆంధ్రప్రదేశ్ ప్రజల ఎన్నో దశాబ్దాల కల అయిన పోలవరం ప్రాజెక్టు కూటమి ప్రభుత్వ చొరవతో ముగింపు దశకు చేరుకుంటోంది. రాష్ట్రానికి జీవ నాడిగా భావిస్తున్న ఈ ప్రాజెక్టు ద్వారా కుడి కాలువతో ఉమ్మడి పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలకు, ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంతానికి సాగు, తాగునీరు అందనుంది.ఎడమ కాలువ నిర్మాణంలో భాగంగా కాకినాడ జిల్లా తుని మండలం కుమ్మరిలోవ వద్ద 123 మీటర్లు, 115 మీటర్ల ఎత్తున్న రెండు భారీ కొండలను తొలిచి కాలువను నిర్మించడం ఇంజినీరింగ్ అద్భుతంగా నిలిచింది. పోలవరం ప్రాజెక్టు 5వ ప్యాకేజీలో ఈ క్లిష్టమైన పనులను విజయవంతంగా పూర్తి చేశారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా నీరు అనకాపల్లి జిల్లాలోకి ప్రవేశించిన వెంటనే అఖండ హారతి ఇస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే ప్రకటించారు.



ఈ నేపథ్యంలో మిగిలిన పనులను ప్రభుత్వం మరింత వేగవంతం చేస్తూ, ఉత్తరాంధ్రకు పోలవరం జలాలు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

## స్వచ్ఛ సంకల్ప దీక్ష, ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరు కోసం ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం

**ప్రొద్దుటూరు, నేటి శుభోదయ :**
రానున్న 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా భాగస్వామ్యంతో ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరు ఆవిష్కరణ కోసం 'స్వచ్ఛ సంకల్ప దీక్ష' అనే కార్యక్రమాన్ని ఆగష్టు 15 తేదీన ప్రొద్దుటూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించనున్నట్లు కమీషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాధ్ తెలిపారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో సిబ్బందితో కమీషనర్ ఏర్పాటు చేసిన సమీక్షలో మాట్లాడుతూ, స్వచ్ఛ సంకల్ప దీక్ష ప్రజా భాగస్వామ్యంతో జరిగే సంపూర్ణ పారిశుధ్య నిర్వహణ అని, ముఖ్యంగా ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరుగా తీర్చి దిద్దడానికి తీసుకున్న ప్రజా సంకల్పమని కమీషనర్ అన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని అవగాహన సదస్సులు చేపడుతున్నామని, త్వరలో ప్రొద్దుటూరు పట్టణ పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశమై సమగ్ర కార్యాచరణ చేపట్టానున్నట్లు కమీషనర్ శ్రీనివాస విశ్వనాధ్ తెలిపారు. ఆగష్టు 15 తేదీన శాసన సభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి చేతులు మీద ప్రారంభించనున్న స్వచ్ఛ సంకల్ప దీక్ష కార్యక్రమానికి ముందస్తు కార్యాచరణలో భాగంగా ఆగష్టు 4 తేదీన విద్య సంస్థల



ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల వారు, అన్ని డిపార్ట్మెంట్ శాఖల అధికారులతో ప్లాస్టిక్ నిర్మూలన, పారిశుధ్య నిర్వహణపై సలహా, సూచనలు తీసుకోవడానికి కౌన్సిల్ సమావేశ మందిరంలో సాయంత్రం 5 గంటలకు సమావేశం ఏర్పాటు చేసామని, అందరు హాజరు అయ్యేలా సర్కులర్ సమాచారం ఇవ్వడం జరిగిందని కమీషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు.

## కృష్ణా డెల్టాకు సాగునీటి కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

**ఏలూరు, నేటి శుభోదయ :**
కృష్ణా డెల్టాకు సాగునీటి కోసం కృష్ణా డెల్టా రైతులు రోడ్డెక్కారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కలెక్టరేట్ లోపలికి వెళ్తే కేసులు పెడతామని పోలీసులు బెదిరించడంతో పోలీసులతో కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. అనంతరం భారీ గేడ్లు వద్ద బైఠాయించారు. రైతు సంఘం, రైతుల ప్రతినిధి బృందం పిజిఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వికి వినతిపత్రం అందజేసి సాగునీటి పై చర్చలు జరిపారు. కృష్ణా డెల్టాను ఎడారిగా మార్చవద్దు, సాగునీరు ఇవ్వాలి అంటూ పెద్ద ఎత్తున రైతులు నినాదాలు చేశారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా ప్రభుత్వాధినేతలు, జల వనరుల శాఖ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా దెందులూరు, ఏలూరు నియోజక వర్గాల పరిధిలోని పరిధిలో కృష్ణా డెల్టా ఆయకట్టుకు భూములకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గోదావరి జిలాలు అందించే అవకాశం ఉన్నా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దారుణమని విమర్శించారు. ఏలూరు రూరల్ మండలం లోని 10 వేల ఎకరాలకు పోణంగి పుంత కాలువ ద్వారా గోదావరి జలాలు ఎందుకు అందించ లేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. గోదావరి మెయిన్ కెనాల్ ను ఆధునీకరించకుండా నిర్లక్ష్యం చేసి రైతులను బలి చేయడం తగదన్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ కు పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతోందని, పులిచింతల వద్ద 30 టీఎంసీల నీరు నిల్వ ఉందని, పట్టిసీమ కాలువ ద్వారా ఇప్పటివరకు కృష్ణా బ్యారేజ్ కు పది టీఎంసీల నీరుకు పైగా తరలించారని చెప్పారు. గోదావరి జలాలు సముద్రం పాలవుతున్నాయని, పంటలకు మాత్రం నీళ్లు ఇవ్వలేకపోతున్నారని ఇది ప్రభుత్వ వైఫల్యం అని తీవ్రంగా విమర్శించారు. జూన్ 15 నుండి కృష్ణా డెల్టాకు సాగునీరు ఇస్తామని చెప్పి, సబ్సిడీపై వరి విత్తనాలు సరఫరా చేసి ఇప్పుడు అర్ధాంతరంగా సూపర్ ఎల్ నినో ఉందనే పేరుతో వరి సాగు చేయొద్దని ముఖ్యమంత్రి చెప్పడం రాష్ట్ర ప్రభుత్వానికి తగిన వ్యవసాయ ప్రణాళిక లేకపోవడమేనని అన్నారు. కృష్ణా డెల్టాలో రైతులు వరి నారుమళ్లు వేసుకున్నారని, కొన్నిచోట్ల నాట్లు కూడా వేశారని చెప్పారు. ఎకరాకు రూ.10 వేలు నుండి రూ.15 వేలు వరకు రైతులు పెట్టుబడి పెట్టారని, అత్యధిక మంది కౌలు రైతులేనని అన్నారు. అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన తర్వాత వరి సాగు చేయవద్దని ప్రభుత్వం చెప్పడం వలన కృష్ణా డెల్టా రైతులు పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీశైలం,నాగార్జునసాగర్ కు పెద్ద ఎత్తున వరద నీరు వస్తున్న క్రమంలో పట్టిసీమ నీరును కృష్ణా డెల్టాకు మళ్లించి పంటల సాగుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.కృష్ణా డెల్టాలో ఖరీఫ్ లోనే వరి సాగు చేస్తున్నారని, రబీలో అపరాల పంటలు సాగు చేస్తారని కాబట్టి ఖరీఫ్ కు వరి సాగుకు మీరు ఇవ్వాల్సిందేనని అన్నారు. ఏలూరు రూరల్ మండలం కృష్ణా ఆయకట్టుకు పోణంగి పుంత కాలువ ద్వారా గోదావరి జలాలు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు




చేపట్టాలని కోరారు. తాడిపూడి ఆయకట్టు రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు సాగునీరు ఇవ్వకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కృష్ణా డెల్టా ఆయకట్టు రైతులు వాడవల్లి రామారావు, దాసరి హనుమంతరావు, బైరెడ్డి లక్ష్మణరావు మాట్లాడుతూ మాకు నీరు ఇవ్వకపోతే ఉపాధి లేక వలసలు పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పశు పోషణ కూడా భారంగా మారుతుందని చెప్పారు. కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల చేసి పేద రైతులు,కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.తాడిపూడి ఎత్తిపోతల పథకం ఆయకట్టు రైతులు మలకలపల్లి నాగు, దాసరి సతీష్ మాట్లాడుతూ తాడిపూడి ఎత్తిపోతలకు సాగునీరు విడుదల చేసినా శివారు ప్రాంత భూములు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోతున్నాయని సాగునీరు ఇచ్చి పంటలను కాపాడాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్. లింగరాజు మాట్లాడుతూ సాగునీటి కోసం రైతులు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం స్పందించి కృష్ణా డెల్టా రైతులను ఆదుకోవాలని కోరారు.

### - జిల్లా కలెక్టర్ వినత పత్రం

సాగునీటికి ఇచ్చేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను చూసి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు, రైతులు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వికి వినతిపత్రం అందజేశారు. సాగునీటి సమస్యలను వివరించారు. తగు చర్యలు చేపడతామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా కమిటీ సభ్యులు గుర్రం రాంబాబు, కృష్ణా డెల్టా ఆయకట్టు రైతులు పైడిపాటి భాస్కరరావు, తలారి జయరాజు, దాసరి నాగేశ్వరరావు, బండి శ్రీనివాసరావు, కోన శ్రీనివాసరావు, పుట్టి దుర్గాప్రసాద్, మారుమూడి సుధాకర్, ఎస్.బాబు, ఎలికే ఏసుపాదం, నూలు ధర్మరాజు,శలాకోటి సుబ్బారావు, సత్తెనపల్లి నరసింహారావు, చిన్ని పోతురాజు తదితరులు పాల్గొన్నారు. ఏలూరు, దెందులూరు, పెదపాడు, ఉంగుటూరు, ద్వారకాతిరుమల మండలాలు నుండి రైతులు తరలివచ్చారు

## అమృత్ పథకంతో మంచినీటి సమస్యలు పరిష్కారం : ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ఏలూరు, నేటి శుభోదయ :**
ఏలూరు కార్పొరేషన్ పరిధిలోని 27వ డివిజన్ చోదిమెళ్లలో నిర్మించనున్న మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శంకుస్థాపన చేశారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ సహా శివారు గ్రామాలకు తాగునీటి సరఫరా కోసం ఐదు లక్షల లీటర్ల సామర్థ్యం తో చోదిమెళ్లలో 1.65 కోట్లతో నిర్మిస్తున్న ఓవర్ హెడ్ ట్యాంక్ (రిజర్వాయర్) నిర్మాణానికి సోమవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో



శివారు ప్రాంతాల్లో మంచినీటి సౌకర్యం కల్పించేందుకు, మురుగునీటి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమృత్ పథకాన్ని అమలు చేస్తున్నాయని చెప్పారు. అందులో భాగంగా వచ్చే రెండు సంవత్సరాల్లో ఏలూరు పార్లమెంట్ పరిధిలో 400 కోట్లు పైగా ఖర్చు చేయబోతున్నామని చెప్పారు. ఒక్క ఏలూరు పట్టణానికే తాగునీరు ఏర్పాటు, మురుగునీరు తొలగింపు పనుల కోసం 299.37 కోట్లు కేటాయించారని, ఇందులో మంచినీటి పథకాలకే 143.13 కోట్లు ఖర్చు చేయబోతున్నామని వివరించారు. ఎక్కడా పట్టణ ప్రాంతాల్లో మంచినీటి సమస్య లేకుండా చేసే లక్ష్యంతో రిజర్వాయర్లు ఓవర్ ట్యాంకులు నిర్మాణం జరుగుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని చెప్పిన ఎంపీ, ఎమ్మెల్యే బడేటి చంటి కోరికమేరకు ఏటిగట్టు హనుమాన్ నగర్ రోడ్డు కోసం 50 లక్షలు ఎంపీ నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా చోదిమెళ్లలో మంచినీటి బోరు కోసం మరో 7 లక్షలు నిధులు ఇస్తానని ఎంపీ సభా ముఖంగా హామీ ఇచ్చారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నామన్న ఎంపీ, పరిశ్రమలకు భూముల కొరత సమస్య ఉందన్నారు. త్వరలో కోకో సిటీ రాబోతోందని, ఇందుకోసం భూములను కూడా ఎంపిక చేయటం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తాను శాయశక్తులా కృషి చేస్తున్నానన్న ఎంపీ, అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించి దీర్ఘకాలం కొనసాగించాలని ఎంపీ కోరారు.

## డీఎస్సీ అక్రమాలపై అనంతపురంలో రౌండ్ టేబుల్ సమావేశం

**అనంతపురం, నేటి శుభోదయ**
డీఎస్సీ–2025 నియామకాల్లో జరిగిన అక్రమాలకు బాధ్యతవహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు.
సోమవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో డీఎస్సీ నియామకాల్లో అక్రమాలపై అనంతపురం అర్బన్ నియోజకవర్గ స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వైసీపీ నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు, కుల సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ



సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంఓ తెలుగు దేశం, జనసేన, బీజేపీ లు జతకట్టి ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ తో పాటు అనేక హామీలను గుప్పించారని గుర్తు చేశారు. యువతకు ఏటా జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తూ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామంటూ హామీ ఇచ్చారని తెలిపారు. లేనిపక్షంలో ప్రతి నెలా రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారని గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సి పేరుతో పరీక్షలు నిర్వహించి, ఉద్యోగ నియామకాల్లో అవకతవకలకు పాల్పడి అనర్హులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని విమర్శించారు. తమకు కావాల్సి వారి కోసమే జీవోలను సృష్టించి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. తక్షణం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని, ఆయన రాజీనామా చేయని పక్షంలో మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా డీఎస్సి అవకతవకలపై సీబీఐ విచారణ చేపట్టాలన్నారు. ఎన్నికల సమయంలో యువతకు చెప్పిన హామీ మేరకు నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు నిరుద్యోగభృతి ఇవ్వాలన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులు, యువతకు చేస్తున్న అన్యాయాలను ఖండిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 6,7,8,9 వ తేదీల్లో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రిలే నిరాహారదీక్షలతో పాటు ఈ నెల 10వ తేదీన ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు, యువతకు, నిరుద్యోగులకు మద్దతుగా వైయస్సార్ సీపీ చేపట్టబోతున్న రిలే నిరాహారదీక్షలు, నిరసన ర్యాలీకి పార్టీ శ్రేణులతో పాటు మేధావులు, విద్యావంతులతో పాటు పెద్ద ఎత్తున యువతీయువకులు, విద్యార్థులు, రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం..!



**మాచర్ల, నేటి శుభోదయ :**
పేద ప్రజల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. సోమవారం స్థానిక కోదండ రామాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరలో అందించేందుకు రైతు బజార్లు, గుర్తించిన రైస్ మిల్లుల ద్వారా ఏర్పాటు చేసిన ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి, తన చేతుల మీదిగా ప్రజలకు బియ్యాన్ని అందజేశారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.., మార్కెట్లో బియ్యం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో బీపీటీ స్టీమ్ రైస్ రూ. 52, బీపీటీ రా రైస్ రూ. 50 ధరలకు ప్రజలకు ప్రభుత్వం అందజేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సంక్షేమాన్ని, అభివృద్ధిని సమతాటిపై నడిపిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సీఎస్డీటీ బాషా, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మధుసూదన్ యాదవ్, కూటమి పార్టీల నాయకులు యాంగటి మల్లికార్జునరావు, మద్దిగపు వెంకట రామిరెడ్డి, యొనుముల కేశవరెడ్డి, కజ్జం సైదయ్య, యలమంద, కంభంపాటి అనిల్ కుమార్, సంభోజు వేణు, పులుసు రఘు, ఓర్సు కాంతి కుమార్, చంటి, గణేష్, అన్వర్, గరిణే శ్రీను, పినిశెట్టి కృష్ణ మాదినేటి శాంతి, వేముల మంగమ్మ, నాగమణి, అనురాధ, దుర్గా, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పాలన సూపర్ హిట్..!



**మాచర్ల , నేటి శుభోదయ :**
సంక్షేమ వరద, అభివృద్ధి పరుగులు చూసిన ప్రజల నోట కూటమి ప్రభుత్వ పాలన సూపర్ హిట్ అని కొనియాడుతున్నారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలో ఉదయం 17,18 వార్డుల నందు సాయంత్రం 14,15 వార్డుల నందు కూటమి శ్రేణులు చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా వార్డుల్లో పర్యటించేందుకు విచ్చేసిన ఎమ్మెల్యేకు మహిళలు, ప్రజలు హారతులతో బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా సాదర స్వాగతంతో బ్రహ్మారెడ్డి ఇంటింటి ప్రచారం సాగింది. అందర్నీ ఆత్మీయంగా పలకరించుకుంటూ.., యోగ క్షేమాలను అడిగి తెలుసుకుంటూ.., రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో ఇచ్చిన హామీ మేరకు అందించిన సంక్షేమాన్ని, చేపట్టి అభివృద్ధి పనులను వివరిస్తూ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మధుసూదన్ యాదవ్, కూటమి పార్టీల నాయకులు యాంగటి మల్లికార్జున రావు, మద్దిగపు వెంకటరామిరెడ్డి, యొనుముల కేశవరెడ్డి, కజ్జం సైదయ్య, యలమంద, కంభంపాటి అనిల్ కుమార్, సంభోజు వేణు, పులుసు రఘు, ఓర్సు కాంతి కుమార్, చంటి, గణేష్, అన్వర్, వజ్రం నాయర్, గరిణే శ్రీను, పినిశెట్టి కృష్ణ మాదినేటి శాంతి, వేముల మంగమ్మ, నాగమణి, అనురాధ, దుర్గా, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మంచి ఆలోచనలతో సమాజంలో సజ్జనులుగా మెలగాలని సూచించారు.!



**విశాఖపట్నం, నేటి శుభోదయ :**
పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు, పెందుర్తి పోలీస్ స్టేషన్ వద్ద ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సతీష్ కుమార్ కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి, మంచి ఆలోచనలతో సమాజంలో సజ్జనులుగా మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరి నడవడికను పోలీసులు తరచూ గమనిస్తారని, ఎటువంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.అలాగే, వారి ప్రవర్తన కుటుంబాలపై, సమాజంపై ప్రతిబింబిస్తుందని గుర్తు చేశారు. కుటుంబ సభ్యుల గౌరవం, సమాజంలో మంచి పేరు పొందాలంటే, సన్మార్గంలో నడవడం మాత్రమే మార్గమని తెలియజేశారు.పోలీసులు వారికి మంచి జీవన శైలి, క్రమశిక్షణతో కూడిన నడవడిక, సమాజానికి ఉపయుక్తంగా ఉండే పనులు చేయాలని ప్రోత్సహించారు. సమాజ శాంతి, భద్రత కోసం అందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## "మార్కెట్ ధర కంటే రూ.10 తక్కువకే బియ్యం : ఎమ్మెల్యే బొలిశెట్టి

**స్వర్ణ తాడేపల్లిగూడెం, నేటి శుభోదయ :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మార్కెట్ ధర కంటే కిలోకు రూ.10 తక్కువ ధరకు నాణ్యమైన బియ్యం అందించే కార్యక్రమాన్ని చేపట్టిందని తాడేపల్లిగూడెం శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనాలలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బియ్యం విక్రయ కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీ భరిస్తూ రాష్ట్రవ్యాప్తంగా బియ్యం విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా 500 రైస్ మిల్ పాయింట్లు, 115 రైతు బజార్ల ద్వారా బియ్యం విక్రయాలు జరుగుతున్నాయని చెప్పారు. తాడేపల్లిగూడెం రైతు బజార్‌ను పునరుద్ధరించి మరింత సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు తక్కువ ధరకు బియ్యం అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని పేర్కొన్నారు. రైతుల నుంచి నేరుగా నాణ్యమైన బియ్యం కొనుగోలు చేసి తక్కువ ధరకు ప్రజలకు అందిస్తుందని తెలిపారు.రైతుల నుంచి ధాన్యం కొనుగోలు, పీడీఎస్ ద్వారా పంపిణీ వంటి అంశాల్లో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకుంటున్నాయని తెలిపారు. వైసిపి నాయకులు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విమర్శించడం కంటే నిర్మాణాత్మక పాత్ర పోషించాలని సూచించారు. గత ప్రభుత్వంలో డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఇవ్వలేదని, ప్రస్తుత ప్రభుత్వం 16,500 ఉద్యోగాలు భర్తీ చేసిందని పేర్కొన్నారు. త్వరలో మరో డీఎస్సీ ద్వారా మరిన్ని ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు తెలిపారు.భోగాపురం విమానాశ్రయం, పోలవరం ప్రాజెక్టు, అమరావతి అభివృద్ధి వంటి హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నామని, తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించే వైసిపి రాజకీయాలు సరికాదని అన్నారు.చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, నేరస్తులకు మద్దతు ఇవ్వడం



సమాజానికి మంచిది కాదని అన్నారు.ప్రతిపక్షం అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలని, రాష్ట్ర అభివృద్ధి కి సహకరించాలని కోరారు.ఎవరికయినా 40 ఏళ్లకే వయసైపోతుంది అని చెపుతున్న జగన్, 50 ఏళ్లు దాటినా రాజకీయాలలో ఎందుకు కొనసాగుతున్నారని ఎద్దేవా చేశారు.తెలివితక్కువగా హద్దులు దాటి మాట్లాడడం సరికాదన్నారు.మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శించడం సహజమని, జైలులో ఉన్నవారిని పరామర్శించడం ఏ సంస్కృతి అని ప్రశ్నించారు.రౌడీషీటర్లకు మద్దతుగా మాట్లాడడం, కులాల పేరుతో ఉద్రిక్తతలు సృష్టించడం తగదన్నారు.అలాంటి వ్యాఖ్యలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుందని, అధికారులపైనా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.సి.ఐ.సస్పెన్షన్ అంశాన్ని వక్రీకరించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.మంచి వ్యక్తికి అన్యాయం జరిగితే అందరూ స్పందించాలని, సమాజానికి హాని చేసే వ్యక్తులకు మద్దతుగా ఉండటం అవసరం లేదన్నారు.ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వం రౌడీషీటర్లపై కఠిన చర్యలు తీసుకున్నప్పటికీ ఎవరూ ప్రశ్నించలేదని అన్నారు.రాష్ట్రంలో వైసిపి నేతలు మాత్రం రౌడీషీటర్లకు మద్దతు ఇస్తున్నారని విమర్శించారు.ప్రతిపక్షం అసెంబ్లీకి రాకుండా తన బాధ్యతను విస్మరిస్తోందని ఆరోపించారు.ప్రజా సమస్యలపై చర్చించకుండా జగన్ సొంత పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా విమర్శలు చేయడమే వైసిపి నేతల పనిగా మారిందని విమర్శించారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి ఇంచార్జ్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఈతకోట తాతాజీ, తహశీల్దార్ సునీల్ కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకన్న బాబు, పలువురు రైస్ మిల్లర్లు,రైస్ ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.

## "దగాపడిన యువతకు అండగా వైఎస్సార్‌సీపీ పోరుబాట..

**తాడేపల్లిగూడెం, నేటి శుభోదయ :**
తాడేపల్లిగూడెం నియోజకవర్గ స్థాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వడ్డీ రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం సోమవారం రేణుక ఫంక్షన్ హాలులో నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను, ముఖ్యంగా డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలను నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న కార్యక్రమాలపై తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో చేపట్టారు.ఈ సందర్భంగా వడ్డీ రఘురామ్ నాయుడు మాట్లాడుతూ డీఎస్సీ నియామకాలలో అవకతవకలు జరిగాయని వస్తున్న ఆరోపణలు అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని, డీఎస్సీ వ్యవహారాన్ని సీబీఐతో విచారణ చేయించాలని, బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి నిరుద్యోగికి నెలకు ₹3,000/-మూడు వేల రూపాయలు ఇవ్వాలని నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని, ఉద్యోగాల కల్పన, పారదర్శక నియామకాలు, విద్యార్థుల సంక్షేమం విషయంలో ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. యువత హక్కుల సాధన కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర కార్యాలయం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 6 నుంచి 9 వరకు నియోజకవర్గ కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు,



10వ తేదీన భారీ నిరసన ర్యాలీలు, వినతిపత్రాల సమర్పణ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈనెల 05-08-2026 తేదీన బుధవారం తూర్పుగోదావరి జిల్లా గోపాలపురంనియోజకవర్గం దేవరపల్లి మండలం, దేవరపల్లి టుబాకో బోర్డు వద్ద మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పొగాకు రైతులకు అండగా భారీ బహిరంగ సభ జరుగుతుందని ఆయన తెలిపారు.కావున ఈ కార్యక్రమానికి భారీగా తరలి రావాలని రైతులు, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,పెద్ద సంఖ్యలో, పాల్గొని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చినారు.ఈ సమావేశంలో టౌన్ అధ్యక్షుడు గొర్రెల శ్రీనివాస్, రూరల్ మండలం అధ్యక్షులు చిట్టూరి బాపన్న, పెంటపాడు మండల అధ్యక్షులు కైగాల శ్రీనివాస్, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సీపీఐ పోరుబాట : జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి

**యాడికి, నేటి శుభోదయ :**
అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టే పోరాట కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి పిలుపునిచ్చారు. సోమవారం యాడికి మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో తాడిపత్రి నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నారాయణస్వామి మాట్లాడుతూ సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు ఆగస్టు 1 నుండి 15 వరకు జిల్లా వ్యాప్తంగా జీపు జాతాలు, ఆగస్టు 6 నుండి 25 వరకు ఆందోళనలు, ఆగస్టు 17న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా, ఆగస్టు 17 నుండి 28 వరకు పాదయాత్రలు నిర్వహిస్తామని వెల్లడించారు. అలాగే సెప్టెంబర్ 1న నిర్వహించే "చలో ఢిల్లీ" కార్యక్రమానికి ప్రజలు, రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రైవేటు రంగానికి కొమ్ముకాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నాశనం చేస్తోందని ఆయన విమర్శించారు. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, మహిళలపై అత్యాచారాలను అరికట్టాలని, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలని




డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన మహిళలకు నెలకు రూ.1500, నిరుద్యోగ భృతి రూ.3000, 20 లక్షల ఉద్యోగాల కల్పన అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. యాడికి కాలువ పనులు పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరందించాలని, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రంగయ్య, రైతు సంఘం నాయకులు వెంకటరాముడు యాదవ్, ఆదినారాయణ యాదవ్, సీపీఐ నాయకులు ఎద్దుల సూర్యనారాయణ రెడ్డి, శ్రీరాములు, చిరంజీవి యాదవ్, పురుషోత్తం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# బాధిత చిన్నారికి విజన్ విద్యార్థులు, యాడికి వాసుల ఆర్థిక సాయం

**యాడికి, నేటి శుభోదయ :**
అరుదైన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం యాడికి విజన్ హైస్కూల్ విద్యార్థులు, పట్టణ వాసులు కలిసి రూ.1,10,000 ఆర్థిక సాయాన్ని అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. పెద్దవడుగూరు మండలం కదిరగుట్టపల్లికి చెందిన నవీన్ కుమార్ దంపతుల మూడు నెలల కుమారుడు శ్యామ్ నందన్ స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (ఎస్ఎంఎ) వ్యాధితో బాధపడుతున్నాడు. బాబు చికిత్సకు ఏకంగా రూ.17 కోట్ల విలువైన ఇంజెక్షన్ అవసరం కావడంతో తల్లిదండ్రులు క్రౌడ్ ఫండింగ్ ద్వారా విరాళాలు సేకరిస్తున్నారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న విజన్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, లియో క్లబ్ సభ్యులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు మరియు పట్టణ స్వచ్ఛంద సేవకులు యాడికిలో విరాళాలు సేకరించారు.సేకరించిన రూ. 1,10,000 నగదును చిన్నారి తండ్రి నవీన్ కుమార్ కు విద్యార్థుల సమక్షంలో చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా తండ్రి నవీన్ కుమార్ మాట్లాడుతూ.. నగదు రూపంలో రూ. 1.10 లక్షలు, ఆన్‌లైన్ స్కాన్ ద్వారా మరో రూ. 90 వేలకు పైగా లభించాయని, యాడికి పట్టణం నుండి మొత్తం రూ. 2 లక్షలకు పైగా నిధులు సమకూరాయని తెలిపారు. సాయం అందించిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాబు త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విజన్ విద్యాసంస్థల కరస్పాండెంట్






విశ్వనాథ్, ఉపాధ్యాయులు అమర్, శేఖర్, కోటి, ప్రసాద్, లియో క్లబ్ ప్రతినిధులు వెంకటరాముడు, తిరుమలేశ్, రాజబాబు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు నరసింహ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై రాజకీయం వద్దు : ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**ఏలూరు, నేటి శుభోదయ :**
అంతర్జాతీయ పరిణామాల వల్ల ఈ ఏడాది పొగాకు పంటకు ధర తగ్గి రైతులు ఇబ్బంది పడుతున్న పరిస్థితులను గమనించి గిట్టుబాటు ధర కల్పించేందుకు, వారిని వివిధ మార్గాల్లో ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషి చేస్తుంటే కొన్ని పార్టీలు దీన్ని రాజకీయం చేసి లబ్ధి పొందేందుకు ప్రయత్నించడాన్ని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఏలూరు క్యాంపు కార్యాలయంలో ఎంపీ సోమవారం ప్రజా దర్బార్, మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పొగాకు రైతులను ఆదుకునేందుకు తాను, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు అనేకసార్లు కేంద్ర వాణిజ్య మంత్రితోనూ, పొగాకు బోర్డు ఛైర్మన్, సభ్యులతో మాట్లాడినట్లు తెలిపారు. బ్రైట్ రకం పొగాకు కిలో రూ.240, మీడియం రకం పొగాకు రూ.190, లో గ్రేడ్ పొగాకు రూ.110కి తగ్గకుండా కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకున్నామని, దీనివల్ల ఇప్పుడిప్పుడే ధర పెరుగుతోందని ఎంపీ తెలిపారు. గత గురువారం నాడు జరిగిన పొగాకు బోర్డు సమావేశంలో కూడా కొనుగోలు కేంద్రాల్లో ధర తగ్గిపోయిన విషయాన్ని, రైతుల రుణ కష్టాలను బోర్డు దృష్టికి తీసుకువచ్చానన్న ఎంపీ, బ్యారల్ కు 50వేల వడ్డీ లేని రుణం ఇచ్చేందుకు పొగాకు బోర్డు అంగీకరించిందని చెప్పారు. దీనివల్ల "లో గ్రేడ్" పొగాకు పండించిన రైతులకు కొంతవరకూ వెసులుబాటు లభిస్తుందన్నారు. అంతేగాకుండా, ధరల లోటు భర్తీ కింద "లో గ్రేడ్", అఫ్ స్టైల్ పొగాకు రైతులకు కిలో పొగాకు రూ.20 అదనపు మద్దతు ధర ఇవ్వాలని కూడా ప్రతిపాదించామని, ముందుగా రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.10 అదనంగా ఇచ్చేందుకు నిర్ణయించామని చెప్పారు. ఇందుకోసం 100 కోట్లకు పైగా రాష్ట్ర ప్రభుత్వానికి భారం పడుతున్నప్పటికీ రైతు సంక్షేమమే లక్ష్యంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. గతేడాది రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకు ఇప్పటికీ గోడౌన్లలోనే ఉందని, అయినప్పటికీ ఈ ఏడాది కూడా కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇన్ని రకాలుగా పొగాకు రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే ప్రతిపక్ష పార్టీ రాజకీయం చేసి లబ్ధి పొందేందుకు ప్రయత్నించడం విచారకరం అన్నారు. రైతులు సంతోషంగా ఉండటమే తమ ధ్యేయమన్న ఎంపీ, గత రెండేళ్లు పొగాకుకు మంచి ధర వచ్చేందుకు కృషి చేసి, గరిష్టంగా కేజికి రూ. 470 వచ్చే విధంగా చేయగలిగామన్నారు. యుద్ధం, అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు బాగా లేకపోవడం, కొనుగోలుదారులు ముందుకు రాకపోవడం వంటి పరిణామాల వల్ల పంట సాగు తగ్గించు



కోమని పొగాకు బోర్డు చెబుతోందన్న ఎంపీ, అనుమతించినదానికంటే రైతులు అధికంగా పండించడం వల్ల సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. ఏదేమైనా, దయచేసి బోర్డు అనుమతి లేకుండా రైతులు పొగాకు నారు మడులు పోయవద్దనీ, అనుమతి ఉన్న వరకే సాగు చేయమని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. పొగాకుకు ప్రత్యామ్నాయంగా పామాయిల్ పంటపై దృష్టి పెట్టాలని ఎంపీ రైతులకు సూచించారు. ఆయిల్ పామ్ పంటకు మంచి ధర వస్తుండటంతో రైతులు సంతోషంగా ఉన్నారన్న ఎంపీ ప్రస్తుతం ఆయిల్ పామ్ గెలలకు రికార్డు స్థాయిలో టన్నుకు 24వేల వరకూ ధర పలుకుతోందన్నారు. గత ప్రభుత్వ హయంలో కేవలం 12-13 వేలు మాత్రమే ఉన్న ధర, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గత ఏడాదే 19వేలు దాటగా, ఈ ఏడాది 24 వేలకు చేరిందన్నారు. విమాన ఇంధనంలో పామాయిల్ కలిపి వాడే పరిశోధనలు విజయవంతం అవ్వడంతో భవిష్యత్తులో పామాయిల్ పంటకు ఇంకా మంచి ధర వస్తుందనీ, టన్ను 50 వేలకు చేరినా ఆశ్చర్యం లేదని, కాబట్టి పొగాకు, మామిడి రైతులు ఆయిల్ పామ్ పంటపై దృష్టి పెడితే సాగు లాభదాయకంగా ఉంటుందని ఎంపీ సూచించారు. పారిశ్రామికంగా కూడా ఏలూరు పార్లమెంట్ ను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్న ఎంపీ, ఇటీవల 3 పరిశ్రమలను తీసుకువచ్చి శంకుస్థాపన కూడా చేయటం జరిగిందని, త్వరలో మరికొన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజా దర్బార్ సందర్భంగా వినతిపత్రాలతో ప్రజలు, కార్యకర్తలు క్యూ కట్టడంతో ఎంపీ క్యాంపు కార్యాలయం కిక్కిరిసిపోయింది. ఆరోగ్య సమస్యతో వైద్యం కోసం వచ్చిన జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామానికి చెందిన నంబూరు రామయ్యకు ఎంపీ 8 లక్షల విలువైన ఎల్ఓసి లెటర్ అందచేసి, అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# కూటమి ప్రభుత్వం డిఎస్సీ స్కామ్ పై ఉద్యమబాట...

**విశాఖపట్నం, నేటి శుభోదయ :**
విశాఖ సీతమ్మధార,తూర్పు నియోజకవర్గం కార్యాలయంలో,సమన్వయకర్త మొల్లి అప్పారావు నాయకత్వంలో టౌన్ హాల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యురాలు,రాష్ట్ర మహిళ విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి ,రాష్ట్ర విధార్ధి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ద్రోణంరాజు శ్రీవాత్సవ్ ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు పల్లా దుర్గారావు,కోరుకొండ వెంకట స్వాతి దాసు,మాజీ కార్పొరేటర్లు మొల్లి లక్ష్మి,అక్కరమాని రోహిణి,సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్,రాష్ట్ర మత్స్యకార విభాగం అధ్యక్షులు పేర్ల విజయచందర్,రాష్ట్ర ఎస్సీ విభాగం అధికార ప్రతినిధి అల్లంపల్లి రాజబాబు,రాష్ట్ర బిసి విభాగం ఉపాధ్యక్షులు కంట్రెడ్డి రామన్న పాత్రుడు,రాష్ట్ర ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి గూడపాటి విక్టర్,జిల్లా ప్రధాన కార్యదర్శి ముర్వల సురేష్,జిల్లా కార్యదర్శి ఉమ్మిడి దాసు,రాష్ట్ర గ్రీవెన్స్ విభాగం ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి,రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి వానపల్లి ఈశ్వరరావు,రాష్ట్ర బిసి విభాగం ప్రధాన కార్యదర్శి పీతల మహేష్,రాష్ట్ర వాలంటరీ విభాగం ప్రధాన కార్యదర్శి పులగం శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర సోషల్ మీడియా విభాగం కార్యదర్శి బెవరా జగదీశ్,రాష్ట్ర ఎస్సీ విభాగం కార్యదర్శి సవల వెంకట్,జిల్లా యాదవ విభాగం అధ్యక్షుడు యడ్ల వేణుగోపాలకృష్ణ,తూర్పు విద్యార్థి,యువజన విభాగం అధ్యక్షుడు పిలక తరుణ్ రెడ్డి,కాగితాల రవికిరణ్ రెడ్డి,వివిధ విభాగాల జిల్లా అధ్యక్షులు బోణి శివరామకృష్ణ,వాసుపల్లి యల్లాజీ,బోండా ఉమామహేశ్వరరావు,పీలా ప్రేమ్ కిరణ్,వార్డు



అధ్యక్షులు పీతల గోవింద్,నీరజ్ కుమార్,పతివాడ కనకరాజు,మొల్లి హేమంత్,సత్యాల వెంకట్,కణితి మరియదాసు,చొల్లంగి నాగేశ్వరరావు,పలికిల నీలారెడ్డి,ఉమ్మిడి కళ్యాణ్,యనమరెడ్డి కుమార్ రెడ్డి,మధుపాడ రవి,బూస రమణరెడ్డి,రాపాక శ్రీనివాసరావు,సూరాడ వెంకటలక్ష్మి,సీనియర్ నాయకులు బోర కుమార్ రెడ్డి,కందిమల్ల రాజశేఖర్,జీరు రవికుమార్ రెడ్డి,పతివాడ వెంకటలక్ష్మి,ఇప్పిలి పార్వతి,పిల్లా సత్యవతి,కొయ్య శశికళ,అర్జీ వెంకటలక్ష్మి,గరికిన ధనలక్ష్మి,వంకర శశికళ,సంధ్య,శిరీష,కుసుమ,జ్యోతి,విమల,కొండమ్మ,తూర్పు వివిధ విభాగాల అధ్యక్షులు మెట్ట సూర్యనారాయణ, ఎం.డి మక్బూల్, నగిరెడ్ల పోలిరెడ్డి, సంపంగి సురేష్, కోన కామేష్, బేతా దుర్గారావు, పిలక మధుసూదన్ రెడ్డి, సూరిశెట్టి రావాలు, మీసాలప్రదీప్, ప్రసంగి వాసు, పల్లా శ్రీనివాస్, బొట్ట శివ, వాసుపల్లి పరదేశి, వేములవలస అప్పారావు, కన్నేటి సుబ్బారెడ్డి, మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మాంసం మరియు కూరగాయల దుకాణాలపై.!



**విశాఖపట్నం, నేటి శుభోదయ :**
ఆదివారం లీగల్ మెట్రాలజీ అధికారులు పి. యం. పాలెం, కార్ షెడ్ జం. మరియు మధురవాడ పరిసరాలలో గల చేపలు మరియు మాంసం దుకాణాలపై ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో వ్యాపారస్థులు వాడుతున్న కాటాలు అన్ని శాఖా వారి టెస్టు వెయిట్ పెట్టి తనిఖీలు చేశారు మరియు కాటాలలో మోసం లేదని గుర్తించారు, కానీ కొంతమంది వ్యాపారస్థులు ప్రభుత్వ ముద్రలు లేని కాటాలు వాడుతున్నట్లు గుర్తించి వారిపై 5 కేసులు నమోదు చేశారు. తర్వాత కూరగాయల వ్యాపారస్థులు వినియోగిస్తున్న కాటాలను కూడా క్షుణ్ణంగా పరిశీలించి సీలు లేని కాటాలు వాడుతున్నట్లు గుర్తించి వారిపై 3 కేసులు నమోదు చేశారు. ఇన్స్పెక్టర్ దామోదర నాయుడు మాట్లాడుతూ మొత్తం 8 కేసులు నమోదు చేసినట్లు తెలిపి, వ్యాపారస్థులందరూ వారు వినియోగించే తూనికలు లేదా కొలతలకు ప్రభుత్వం వారిచే సకాలంలో సీలు వేయించుకోవాలని, సీలు లేని కాటాలు వ్యాపార ప్రదేశంలో ఉంచరాదని హెచ్చరించారు. వ్యాపారస్థులు కాటాలు కొత్తగా ఎవరైనా కొన్నట్లయితే ప్రభుత్వ సీలు, రసీదు మరియు సర్టిఫికెట్ ఉన్నవో లేవో చూసుకుని మాత్రమే కొనాలని సూచించారు. ఎవరైనా తూకంలో గానీ కొలతలో గానీ మోసాలకు పాల్పడవద్దని ఒకవేళ పాల్పడితే చట్టపరమైన శిక్షలు వేస్తామని వ్యాపారస్థులకు తెలియజేసారు.

# నాటక రంగానికి బళ్లారి రాఘవ సేవలు అమూల్యం..

**విశాఖపట్నం, నేటి శుభోదయ :**
ప్రసిద్ధ నాటకకర్త, ప్రముఖ న్యాయవాది, స్వాతంత్ర్య సమర యోధుడు నాటక కళాప్రపూర్ణ కీర్తిశేషులు బళ్లారి రాఘవ (తడిపత్రి రాఘవాచార్యులు) జయంతి సందర్భంగా ఆదివారం నగర పోలీస్ కమిషనర్ కార్యాలయం ఆవరణలో ఆయన చిత్ర పటానికి నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.,పుష్పమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ బళ్లారి రాఘవ వారిని స్మరించుకుంటూ నాటక



రంగాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన గొప్ప మహనీయుడు బళ్లారి రాఘవ గారనీ, తెలుగు నాటకరంగానికి ఆయన అందించిన సేవలు అసమానమైనవని, సమాజంలో మార్పు కోసం నాటకాలను ఒక ఆయుధంగా మలచుకున్నారని కొనియాడారు. క్రమశిక్షణ, సేవాభావం, సమాజ శ్రేయస్సు కోసం ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ సున్నం రాజయ్య 6వ వర్ధంతి



**చింతూరు, నేటి శుభోదయ :**
మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ సున్నం రాజయ్య 6వ వర్ధంతి చింతూరులోని శ్యామల వెంకటరెడ్డి స్మారక భవనంలో ఘనంగా జరిగింది. సందర్భంగా వర్ధంతి సభ ఏర్పాటు చేశారు . ఈ సభలో సిపిఎం చింతూరు టౌన్ శాఖ కార్యదర్శి ఎస్కె షాజహాన్ మాట్లాడుతూ అమరజీవి సున్నం రాజయ్య ఆదివాసీల హక్కులకై అలుపెరుగని పోరాటం చేశారన్నారు. యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అటవీ హక్కుల కోసం చర్చలు జరిపి చట్టాన్ని సాధించిన ఘనత సున్నం రాజయ్య మీడియం బాబురావు దేనని ఈ సందర్భంగా అన్నారు. వెదురు కార్మికులకు యస్ యస్ ఆర్ రేట్లు ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తున్న వెదురు గుత్తేదారులకు చెమటలు పట్టించి ఎఫ్ఎస్ఆర్ రేట్లు వెదురు కార్మికులకు అందేలా కృషి చేసిన వ్యక్తి సున్నం రాజయ్య అని గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టు పట్ల నిర్వాసితులవుతున్న ప్రజానీకం పక్షం నిలబడి పోలవరం పరిహారం కచ్చితంగా అమలు జరిగేలా అలుపెరుగని పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి సున్నం రాజయ్య అని గుర్తు చేశారు . ఈ కార్యక్రమం లో నాయకులు పట్రా రమేష్. సోడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## రహదారులను పరిశీలించిన టీడీపీ మండల అధ్యక్షులు ఎం.డి. జమాల్ ఖాన్



**చింతూరు, నేటి శుభోదయ :** చింతూరు మండలంలోని ఏ.జీ. కోడేరు గ్రామ పంచాయతీ పరిధిలో ఎ జి కోడేరు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరదలకు దెబ్బతిన్న గ్రామీణ రహదారులను తెలుగుదేశం పార్టీ చింతూరు మండల అధ్యక్షులు ఎం.డి. జమాల్ ఖాన్ ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామాల మధ్య రాకపోకలకు ప్రధాన ఆధారమైన రహదారులు వరద ప్రవాహానికి తీవ్రంగా దెబ్బతినడంతో ప్రజలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లోని ఇళ్లలోకి వరదనీరు ప్రవేశించకపోయినప్పటికీ, రహదారులు దెబ్బతినడం వల్ల నిత్యావసర సేవలు, అత్యవసర వైద్య సేవలు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, సాధారణ రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని తెలిపారు.దెబ్బతిన్న రహదారులను సంబంధిత అధికారులు తక్షణమే పరిశీలించి, అత్యవసర మరమ్మత్తు పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా శాశ్వత ప్రాతిపదికన రహదారులను బలోపేతం చేసి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వరదల వల్ల దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ కోసం నిరంతరం కృషి చేస్తామని ఎం.డి. జమాల్ ఖాన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబులనేని నరసింహారావు, మల్లెల వెంకటేశ్వరరావు, మంగవేణి, సల్మాన్ రాజు,గ్రామ నాయకులు మల్లయ్య, కుర్ర బాబురావు, జాఫర్, ప్రసంగీ, అంజి, బత్తుల శ్రీను, పంచాయతీ కార్యదర్శి, ఇతర గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైక్ మెకానిక్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఫయాజ్, షౌకత్




**చింతూరు, నేటి శుభోదయ :** బైక్ మెకానిక్ అధ్యక్షుడిగా మొహమ్మద్ ఫయాజ్, కార్యదర్శిగా షేక్ సౌకత్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చింతూరులో సోమవారం బైక్ మెకానిక్ యూనియన్ ఎన్నిక జరిగింది. సోమవారం జరిగిన యూనియన్ సమావేశంలో కోశాధికారిగా (ట్రెజరర్) నందిగామ సురేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను యూనియన్ సభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మొహమ్మద్ ఫయాజ్ మాట్లాడుతూ, బైక్ మెకానిక్‌ల సంక్షేమం, వృత్తి అభివృద్ధి, సభ్యుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ తరపున సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు.కార్యదర్శి షేక్ సౌకత్ మాట్లాడుతూ సభ్యులందరి సహకారంతో యూనియన్‌ను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ట్రెజరర్ నందిగామ సురేంద్ర యూనియన్ ఆర్థిక వ్యవహారాలను పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతూరు బైక్ మెకానిక్ యూనియన్ సభ్యులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు.

## అభ్యంతరాలకు అవకాశం ఉంది 'సర్'

- **ఆగస్టు 30 వరకు దరఖాస్తుల స్వీకరణ**
- **నో మ్యాపింగ్ సమస్య పరిష్కరించుకోవచ్చు**




**అమరావతి, ఆగష్టు 3, నేటి శుభోదయ :** సర్ ప్రక్రియలో అభ్యంతరాలు స్వీకరించి సవరణలు చేసే కీలక ఘట్టం మొదలైంది. డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి ఆచూకీ తెలియని వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, మృతులు, రెండు చోట్ల ఓట్లు ఉన్న వారిని తొలగించి ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశారు. దీనిపై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నా..ఓట్లులేకున్నా.. ఆగస్టు–30లోగా దరఖాస్తు చేయవచ్చు. వాటిని పరిశీలించి అక్టోబర్–3న తుది జాబితా విడుదల చేస్తారు.అధికారుల దృష్టికి తీసుకెళ్లండి.ముసాయిదా జాబితాలో ఓటు లేకున్నా..బతికున్నా మృతుడిగా నిర్ధారించినా..రెండుచోట్ల ఓట్లున్న వారికి రెండు చోట్లా ఓటు పోయినా..ఫారాలు తీసుకోకున్నా..తీసుకుని తిరిగి ఇవ్వకున్నా ఇలా ఏ సమస్య ఉన్నా అభ్యంతరాలు సమర్పించేందుకు అవకాశం ఉంది. రి సమస్యను ఓటర్ల నమోదు అధికారి, సహాయ ఓటర్ల నమోదు అధికారి, బూత్ స్థాయి అధికారికి చెప్పి దరఖాస్తు చేయాలి. లేదా మీరుగా ఎన్నికల సంఘం వెబ్సైట్ voters.eci.gov.in లేదా ecinet mobile appలో దరఖాస్తు చేయవచ్చు. ప్రతి ఒక్కరూ ముసాయిదా జాబితా పరిశీలించి ఓటు ఉందో లేదో చూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. రాబోయే స్థానిక ఎన్నికలతో పాటు, సార్వత్రిక ఎన్నికలకు ఈ జాబితానే ప్రామాణికం. కాబట్టి ఎన్నికల ముందు ఇబ్బంది పడే కంటే ముందే మేల్కొంటే మేలు.మ్యాపింగ్ అయితేనే...జిల్లాలో పేర్లు తప్పుగా నమోదైన వారు, తండ్రి, పిల్లల వయసుల మధ్య తేడా 15 ఏళ్ల కంటే తక్కువగా ఉండటం...అన్నదమ్ముల మధ్య వయసులో వ్యత్యాసం తొమ్మిది నెలల కంటే తక్కువ ఉండడం, తాత మనవడి వయసు వ్యత్యాసం 40ఏళ్ల కంటే తక్కువగా ఉండి మ్యాపింగ్ కానివారు 2,85,475 మంది(అనామలీస్) ఉన్నారు. 2002 ఓటరు జాబితా ప్రకారం మ్యాపింగ్ కాని వారు 53,405 మంది ఉన్నారు. వీరందరికీ అధికారులు నోటీసులు ఇస్తారు.వీరంతా సెప్టెంబరు–29 లోగా ఆధార్ కాకుండా ఎన్నికల సంఘం పేర్కొన్న రేషన్కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్పోర్టు, పింఛన్ పాస్ పుస్తకం వంటి కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన 11 రకాల ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలి. వాటిని పరిశీలించి అధికారులు సరి చేస్తారు. ప్రస్తుతం ముసాయిదా జాబితాలో ఓట్లు ఉన్నా తాఖీదులకు స్పందించి ధ్రువీకరణ పత్రాలు ఇస్తేనే తుది జాబితాలో ఓటు హక్కు ఉంటుంది.

## అర్హులందరికీ 'నేతన్న సేవలో..'



**ఖమ్మం, నేటి శుభోదయ :** సమస్యల వలయంలో ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రి కొటమిట్లాడుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరావు ఆరోపించారు. మంగళవారం సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి లో సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు .ఈ సర్వేలో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి . ఈ సర్వేలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకి ఒకే ఒక ఆసుపత్రి ప్రభుత్వ ఆసుపత్రి ఉందని ,ఈ ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా నుండి కాకుండా ఆంధ్రప్రదేశ్, చత్తీస్గఢ్, తెలంగాణ నుండి వేల సంఖ్యలో వైద్యం చేయించు కోవడానికి రోగులు వస్తున్నారని, వైద్య సదుపాయాలు సరిగా లేవని అన్నారు. ఓపీలో నిలబడి చీటీ రాయించుకోవాలని, చీటీ రాయించుకోవడానికి లైన్లో సరిపోక జనం కిక్కిరిసిపోతున్నారని అన్నారు . వెంటనే ఒపీ సెంటర్ ని పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మందుల తీసుకునే కౌంటర్ దగ్గర కూడా జనాలు చాలామంది నిలబడి ఉంటున్నారని, మందులు కౌంటర్ ను కూడా మరొకటి పెంచాలని అన్నారు. 575 పడకల ఉన్న ఈ ఆసుపత్రిని వేయి పడకలుగా పెంచి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చాలన్నారు. అంతే కాకుండా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తగ్గట్టుగా కాంట్రాక్ట్ డాక్టర్లు కాకుండా రెగ్యులర్ డాక్టర్లను నియమించాలన్నారు. అంతేకాకుండా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో గైనకాలజిస్ట్ల కొరత తీవ్రంగా ఉందని, వెంటనే డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి భవన నిర్మాణాల కోసం 300 కోట్లు మంజూరు చేయాలని అన్నారు. ఇప్పటికే నిర్మించిన కొత్త భవనాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. ఇప్పుడు ఉన్న పాత ఆస్పత్రిలోనే ఓపీలను సౌకa◌ పరీక్షలు దగ్గర కూడా చాలా ఆలస్యం అవుతుందని ,పరీక్షలు కూడా సుమారు మూడు నాలుగు గంటలు పడుతుందని రిపోర్టు త్వరగా వచ్చే విధంగా చూడాలన్నారు . ఆసుపత్రిలో రోగులందరికీ నాణ్యమైన భోజనాన్ని పెట్టాలని, వారానికి ఒకసారి నాన్ వెజ్ కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రోగులకు మందులన్నీ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొంతమందికి ఈ మందులు దొరకవు బయట తెచ్చుకోండి అని చెప్పి చిట్టీలు రాస్తున్నారని ఆరోపించారు .అన్ని జబ్బులకు మందులు ఆసుపత్రిలోని ఇవ్వాలని ఆయన అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నరేందర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు యర్రా శ్రీనువాసురావు, బండారు రమేష్, ఎంఏ జాబ్బర్, ఎస్కే మీరా సాహిబ్, టి విష్ణు, పి రమ్య, మెరుగు రమణా, ప్రవీణ్, మధు, ఎస్కే నాగులు మీరా, బోడపట్ల సుదర్శన్, వజేనేపల్లి శ్రీనువాసురావు, పి నాగసులోచన, ఎస్కే ఇమామ్, అమరావతి, కూరపాటి శ్రీను , బాగం అజితా, రాజు, సదానందం, కుటుంబరావు, పోతురాజు వెంకట్, త్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే పాలన : పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా



**వినుకొండ, నేటి శుభోదయ :** ప్రజా సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరిస్తూ పాలనను నేరుగా ప్రజల చెంతకే తీసుకువస్తున్నామని పల్నాడు కలెక్టర్ డాక్టర్ కృత్తికా శుక్లా స్పష్టం చేశారు. వినుకొండ నియోజకవర్గ కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (ప్రజా దర్బార్) కార్యక్రమానికి కలెక్టర్ తో పాటు శాసనసభ చీఫ్ విప్, స్థానిక శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు,జాయింట్ కలెక్టర్, సంజన సింహా, రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డీవో), వివిధ జిల్లా మరియు మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి డాక్టర్ కృత్తికా శుక్లా మాట్లాడుతూ.. "ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు పర్యటనలు" అనే ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ప్రజలు జిల్లా కేంద్రానికి రావలసిన అవసరం లేకుండా, అధికారులందరినీ నేరుగా నియోజకవర్గానికే తీసుకువచ్చి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. ఈ వేదిక ద్వారా వచ్చిన సుమారు 220 దరఖాస్తులలో అత్యధికంగా రెవెన్యూ, భూ పునఃసర్వే, భూ వివాదాలకు సంబంధించినవే ఉన్నాయని వెల్లడించారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖలకు కేటాయించి నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామన్నారు. ముఖ్యంగా పేదలు ఇళ్లు నిర్మించుకున్న ప్రాంతాలు, ప్రభుత్వ నివాస ప్రాంతాలలో (కాలనీల్లో) ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.బొల్లాపల్లి, సావల్యాపురం మండలాల నుంచి ఒకే అంశంపై పదేపదే ఫిర్యాదులు రావడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా పాలనాధికారి, అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను హెచ్చరించారు. రాబోయే మూడు వారాల్లో నూజెండ్ల, బొల్లాపల్లి, శావల్యాపురం, ఈపూరు మండలాల్లో పర్యటించి స్థానికంగానే అర్జీలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. అగ్రహారం గ్రామాల్లో భూ పునఃసర్వే కారణంగా నిలిచిపోయిన ఏడు గ్రామాల భూ సమస్యలను వచ్చే మార్చి నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించి అర్హులైన రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొచ్చెర్ల భూ సమస్యలు, అంగన్‌వాడీ భవనాలు, పంచాయతీరాజ్, రహదారులు–భవనాల శాఖ రహదారులు, వంతెనల నిర్మాణ పనులను ప్రాధాన్యత క్రమంలో ఆమోదిస్తామని చెప్పారు. వినుకొండ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల కొరత తీర్చేందుకు కొత్త నియామకాలతో పాటు తాత్కాలిక ప్రాతిపదికన (డెప్యుటేషన్‌పై) వైద్యులను నియమిస్తామని భరోసా ఇచ్చారు.ప్రజా సమస్యలపై అధికారులు సానుకూలంగా స్పందించాలి.. వినుకొండను రాష్ట్రంలో మొదటి ఐదు స్థానాల్లో నిలపాలి: జీవీ ఆంజనేయులుప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా, సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని వినుకొండ శాసనసభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సూచించారు. ప్రస్తుతం ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో వినుకొండ నియోజకవర్గం రాష్ట్రంలో 34వ స్థానంలో ఉందని, అధికారులు మరింత అంకితభావంతో పనిచేసి వినుకొండను రాష్ట్రంలోనే మొదటి ఐదు స్థానాల్లో నిలిపేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు వేగంగా, పారదర్శకంగా సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ప్రజా దర్బార్‌లో ప్రస్తావనకు వచ్చిన అగ్రహారం భూముల సమస్యను జిల్లా పాలనాధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపిన జీవీ ఆంజనేయులు, ఈ సమస్యను త్వరలోనే పూర్తిస్థాయిలో పరిష్కరించి అర్హులైన బాధితులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా నమోదవుతున్న ఫిర్యాదుల నివేదికలు నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్తున్నాయని తెలిపారు. సమస్యలు పరిష్కారమైన తర్వాత ముఖ్యమంత్రి కార్యాలయం నుంచే ప్రజలకు నేరుగా ఫోన్ ద్వారా సమాచారం అందించి అభిప్రాయం తెలుసుకుంటున్నారని, ప్రస్తుతం సుమారు 80 శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో వినుకొండ ఆదర్శ నియోజకవర్గంగా నిలవాలని ఆకాంక్షించారు.అధికారుల ప్రవర్తనపై అసంతృప్తి వ్యక్తం చేసిన జీవీ ఆంజనేయులు, ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. అధికారులు ప్రజల సేవకులనే విషయాన్ని గుర్తుంచుకుని, తమ వద్దకు వచ్చే ప్రతి ఒక్కరినీ గౌరవంతో ఆదరించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. ఒకే సమస్యపై మళ్లీ మళ్లీ ఫిర్యాదులు వచ్చే పరిస్థితి ఉండకూడదని, ప్రజల పట్ల సానుకూలంగా స్పందించినప్పుడే ఫిర్యాదుల సంఖ్య తగ్గుతుందని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, కూటమి పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నష్టపోయిన మమ్మల్ని ఆదుకోండి.. మిర్చి రైతులు ఆవేదన



**కారంపూడి, నేటి శుభోదయ :** మండల పరిధిలోని గాదివారిపల్లి గ్రామానికి చెందిన నష్టపోయిన మిర్చి రైతులు తమకు జరిగిన ఆర్థిక నష్టంపై ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారులు న్యాయం చేయాలని కోరుతున్నారు. సుమారు రూ. కోట్ల 50 లక్షలు మిర్చిని కొనుగోలు చేసి రైతుల డబ్బులు చెల్లించకుండా చల్లా అయ్యప్ప పరారీలో ఉన్నాడని ఆరోపించారు.ఈ ఘటనలో దాదాపు 70 మంది రైతు కుటుంబాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయని, తమ కష్టార్జిత సొమ్ము తిరిగి ఇప్పించాలని బాధిత రైతులు డిమాండ్ చేశారు. తమకు డబ్బులు చెల్లించకపోవడంతో గతంలో జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా డీఎస్పీ ద్వారా ఎస్ఐకి అ కేసును బదిలీ చేయగా విచారణ సమయంలో అయ్యప్ప భార్య హైకోర్టు ఆశ్రయించడంతో ఎస్ఐ వాసు ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని తాము ఏమి చేయలేమని పంపించేశారని రైతులన్నారు. గత రెండు రోజులు క్రితం రైతులందరూ కలిసి మరొకసారి న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ ఆశ్రయించగా మీరు ఇంటికి వెళ్లి లెక్కలు చూసుకోండి గాని మేము ఏమి చేయలేము అని చేతులెత్తేయటంతో రైతులందరూ కలిసి అయ్యప్ప ఇంటికి వెళ్లి లెక్కలు చూడాలని ఒత్తిడి చేయడంతో అతని భార్య లక్ష్మి ఒంటిపై పురుగుమందు పోసుకొని తాగినట్లు నటి నటిస్తూ తమన్న బయటకు పంపించేసి గడియవేసుకున్నారని రైతులు తెలిపారు.. మమ్మల్ని మోసం చేసి డబ్బులు ఎగ్గొట్టేందుకు ఆమె పురుగు మందు తాగి నాటకాలు ఆడుతున్నట్లుగా బాధ్యత రైతులు ఆరోపించారు.. కావున అధికారులు అధికారులు ప్రజా ప్రతినిధులు తమకు న్యాయం చేయాలని లేనియెడల 60 కుటుంబాలు భార్యాబిడ్డలతో సహా పురుగుమందు తాగి మేము చావలసిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు.. ప్రస్తుతం కేసు న్యాయస్థానంలో విచారణలో ఉందని, కోర్టు ద్వారానే పరిష్కారం కావాల్సి ఉండగా ఇరువురు రోడ్డుకి ఎక్కటం చర్చనీయాంశంగా మారిందిడబ్బులు ఎగ్గొట్టిన అయ్యప్పపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయవలసిందిగా అధికారులు ప్రజా ప్రతినిధులను మరియు న్యాయస్థానం వారిని బాధ్యత రైతులు విన్నవించుకుంటున్నారు..

# పంచదారల కొండపై కూటమి 'అనకొండల' వికృత రూపం..!

**షాబాద్, నేటి శుభోదయ :**
విశాఖ వైయస్సార్సీపీ కేంద్రకార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ ప్రభుత్వ విప్, యలమంచలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ. పంచదారల కొండపై ఘోర దోపిడీరూ. 200 కోట్ల మైనింగ్ దందాఆధారాలతో సహా ప్రశ్నిస్తే చిన్న ఉద్యోగులపై బ్రహ్మాస్త్రాలా?అధికార పార్టీ నేతల బినామీ లీజులు రద్దు చేయాలిరిత్విక్ కంపెనీపై క్రిమినల్ కేసులు చేయాలిలేని పక్షంలో ప్రజా పోరాటం తప్పదుప్రభుత్వాన్ని హెచ్చరించిన కరణం ధర్మశ్రీ.



విశాఖపట్నం.
అనకాపల్లి జిల్లాలోని పవిత్ర ఆధ్యాత్మిక క్షేత్రమైన పంచదారల కొండపై కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు మరియు నేతల అండదండలతో రూ. 200 కోట్లకు పైగా విలువైన గ్రావెల్ దోపిడీకి గురైందని వైఎస్సార్సీపీ యలమంచలి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విశాఖపట్నంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎలాంటి పర్యావరణ, దేవాదాయ శాఖ ముందస్తు అనుమతులు లేకుండా బినామీల పేర్లతో లీజులు పొంది, అనుమతించిన పరిమితికంటే భిన్నంగా కొండలను పిండి చేస్తూ లక్షలాది టన్నుల మట్టిని కొల్లగొడుతున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలకు నెలవారీ మామూళ్లు అందుతుండడం వల్లే ఈ అక్రమ రవాణా నిరంతరాయంగా సాగుతోందని మండిపడ్డారు. ఈ వ్యవహారంలో విజయ్ కుమార్ నాయుడు, వై. శ్రీనివాస్ అనే లీజ్ హోల్డర్లు మరియు సీఎం రమేష్‌కు చెందిన రిత్విక్ కంపెనీ ప్రధాన సూత్రధారులుగా ఉన్నారని తేల్చి చెప్పారు. ఈ అక్రమ దందాపై వందలాది ఫిర్యాదులు చేసినా పట్టించుకోని జిల్లా కలెక్టర్‌ను తక్షణమే సస్పెండ్ చేయడమే కాకుండా, బలిపశువులైన చిన్న ఉద్యోగులను కాకుండా అసలు 'గెద్దల'పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, 32 కిలోమీటర్ల పంచదారల కొండ ప్రాంతాన్ని వెంటనే "నో మైనింగ్ జోన్" గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంకా ఏమన్నారంటే..

**పిచ్చుకలపై బ్రహ్మాస్త్రాలు వద్దు.. దోపిడీ 'గెద్దల'పై చర్యలు తీసుకోండి!..**
అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం పంచదారల గ్రామంలోని 32 కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన పవిత్ర పుణ్యక్షేత్రంపై గత ఏడాది డిసెంబర్ నుంచే ఇష్టారాజ్యంగా మైనింగ్ దందా సాగుతోంది. ఈ అక్రమ క్వారీయింగ్‌పై కలెక్టర్, విజిలెన్స్, పోలీసు అధికారులకు లారీ నంబర్లు, డ్రైవర్ల వివరాలు మరియు విజువల్స్‌తో సహా ఏడెనిమిది సార్లు ఫిర్యాదు చేసినా 'నోటెడ్' అని చెప్పడం తప్ప ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. అధికారుల నిర్లక్ష్యం వల్ల చిన్న చిన్న ఉద్యోగులు బలిపశువులవుతున్నారు. పిచ్చుకలపై బ్రహ్మాస్త్రాలు సంధించడం కాదు, ఈ దోపిడీ వెనుకున్న అసలు 'గెద్దల'పై క్రిమినల్ కేసులు పెట్టాలి..

**రూ. 200 కోట్ల దోపిడీ: రిత్విక్ కంపెనీ ద్వారా బార్క్ కు తరలింపు...**
సర్వే నంబరు 1లో కేవలం 2 హెక్టార్ల విస్తీర్ణానికి విజయ్ కుమార్ నాయుడు (దశమనాయని) కి మే 2026లో వర్క్ ఆర్డర్ వస్తే, దానికి ముందే డిసెంబర్ 2025 నుంచే అక్కడ క్వారీయింగ్ మొదలుపెట్టారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే అనుమతి ఉన్న ప్రాంతం కాకుండా దానికి ఆనుకుని ఉన్న కొండను తవ్వేసి, అధికారుల జాయింట్ సర్వే రిపోర్టు ప్రకారమే 1,67,286 నుండి 2,02,000 మెట్రిక్ టన్నుల గ్రావెల్‌ను అక్రమంగా తోడేశారు. టన్నును రూ. 1,180 చొప్పున విక్రయిస్తూ బార్క్ (బి ఏ ఆర్ సీ ) సంస్థకు తరలించారు. ఈ ట్రాన్స్‌పోర్ట్ అంతా సీఎం రమేష్‌కి చెందిన 'రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్' ద్వారానే జరిగింది. ఇలా రెండు నెలల్లోనే రూ. 200 కోట్లకు పైగా విలువైన పబ్లిక్ ప్రాపర్టీని అడ్డంగా మింగేశారు.

**బినామీల పేరుతో 10 ఏళ్ల లీజులు – దేవుడి కొండపై కూటమి కన్ను.**
ఒకవైపు సర్వే నం. 1 లో విజయ్ కుమార్ నాయుడుతో దోపిడీ చేయిస్తుంటే, మరోవైపు స్థానిక ఎమ్మెల్యే బినామీ అయిన హైదరాబాద్ జూబ్లీహిల్స్ వాసి వై. శ్రీనివాస్ పేరుతో సర్వే నంబర్ 156/పి లో ఏకంగా 10 ఏళ్లకు లీజ్ ఆర్డర్ తెచ్చుకున్నారు. ధర్మలింగేశ్వర స్వామి ఉన్న ఈ పవిత్ర కొండపై పర్యావరణ క్లియరెన్స్ గానీ, దేవాదాయ శాఖ అనుమతులు గానీ లేవు. కొండను పైకి 150 అడుగుల మేర నిలువునా తవ్వేశారు. కూటమి నాయకులు ఎక్కడ కొండలు కనిపిస్తే అక్కడ కన్నాలు పెట్టడమే ఎజెండాగా పెట్టుకున్నారు. అన్నవరం దేవస్థానం కొండ వద్ద, అలాగే సింహాద్రి అప్పన్న కొండ వద్ద కూడా ఇదే తరహాలో గ్రావెల్ తవ్వకాలు జరుపుతూ దివ్య క్షేత్రాల పవిత్రతను భంగపరుస్తున్నారు.

**వైఎస్సార్సీపీ తరపున ప్రభుత్వం ముందుంచుతున్న ప్రధాన డిమాండ్లు:**
ఈ నేపథ్యంలో అక్రమ క్వారీయింగ్ జరుగుతోందని తెలిసినా ఉపేక్షించిన అనకాపల్లి జిల్లా కలెక్టర్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి లేదా రాజీనామా చేయించాలి. విజయ్ కుమార్ నాయుడు మరియు వై. శ్రీనివాస్‌ల లీజ్ ఆర్డర్లను వెంటనే రద్దు చేసి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అక్రమ రవాణాకు పాల్పడిన రిత్విక్ ప్రాజెక్ట్స్ సంస్థ నుంచి, లీజ్ హోల్డర్ల నుంచి దోచుకున్న రూ. 200 కోట్లకు పైగా జరిమానా వసూలు చేయాలి. పాండవుల అజ్ఞాతవాసం, పంచ ధారల పవిత్రత ఉన్న ఈ 32 కిలోమీటర్ల పంచదారల కొండ ప్రాంతాన్ని తక్షణమే అధికారికంగా "నో మైనింగ్ జోన్" గా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని కరణం ధర్మశ్రీ డిమాండ్ చేశారు. మరోవైపు కూటమి ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎంత ప్రయత్నించినా, సాంకేతిక ఆధారాలతో సహా వారి అక్రమాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటామని.. ప్రభుత్వం ఈ విషయమై కాలయాపన చేయకుండా తక్షణమే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ప్రజాపోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో రాంబిల్లి మండలం జడ్పీటీసీ ధూళి నాగరాజు, ఎంపిపి జి.శ్రీనుబాబు , మండల ప్రధాన కార్యదర్శి ఎన్. సూర్యారావు మాస్టర్, మాజీ ఎంపిపి కన్నం తిరుపతిరావు

# జెట్టిపాలెం హాస్టల్ శిలాఫలకంలో విద్య కమిటీ చైర్మన్ పేరు లేకపోవడం కులవివక్షకు నిదర్శనం : గడ్డిపర్తి శ్రీనివాసరావు



**మాచర్ల, నేటి శుభోదయ :** రెంటచింతల మండలం జెట్టిపాలెం గ్రామ పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేసిన శిలాఫలకంలో విద్య కమిటీ చైర్మన్ పేరు లేకపోవడం కులవివక్షకు నిదర్శనమని మాజీ మహాజన సోషలిస్టు పార్టీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు, ఆది ఝాంభవ లేబర్ కాంట్రాక్టు సహకార సంఘం లిమిటెడ్ అధ్యక్షుడు గడ్డిపర్తి శ్రీనివాసరావు ఆరోపించారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, కులమతాలకు అతీతంగా పాలన అందించడమే లక్ష్యమని చెబుతున్నప్పటికీ, స్థానికంగా కొందరు నాయకులు దళితుల పట్ల వివక్షతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు.జెట్టిపాలెం గర్ల్స్ హాస్టల్ శిలాఫలకంలో విద్య కమిటీ చైర్మన్‌గా ఉన్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన దవులూరి రాజేష్ పేరును ఉద్దేశపూర్వకంగా తొలగించి, విద్య కమిటీతో సంబంధం లేని ఇతర హోదాల్లో ఉన్న నాయకుల పేర్లను మాత్రమే పొందుపరిచారని ఆయన ఆరోపించారు. ఇది ప్రోటోకాల్‌కు విరుద్ధమని పేర్కొన్నారు.సంబంధిత అధికారులు వెంటనే శిలాఫలకాన్ని సవరించి విద్య కమిటీ చైర్మన్

# భోగాపురం ఎయిర్‌పోర్ట్... శ్రమ జగన్‌ది..!

**విశాఖపట్నం, నేటి శుభోదయ :**
విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పశ్చిమ గోదావరి జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్.ప్రధాని మోదీ ముందే కూటమి నేతలు పచ్చి అబద్ధాలు..చంద్రబాబు 2019లో భూమి, కాంట్రాక్టర్ లేకుండానే శంకుస్థాపన చేశారు2,700 ఎకరాల భూసేకరణ చేసింది వైఎస్ జగన్ ప్రభుత్వమేరూ.1000 కోట్లతో నిర్వాసితులకు సైతం పునరావాసం కల్పించాంసకల అనుమతులూ వైఎస్ జగన్ హయాంలోనే వచ్చాయి!ఉద్దానం, మూలపేట ప్రాజెక్టులు తెచ్చింది వైయస్. జగన్ :స్పష్టీకరించిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్.రూ.6,300 కోట్ల డెడికేటెడ్ కారిడార్‌ను క్యాన్సిల్ చేసిన కూటమి ప్రభుత్వం కూటమికి ఉన్నది పేస్ బుక్, రెడ్ బుక్, గిన్నిస్ బుక్కే17 ఏళ్లలో ఉత్తరాంధ్రకు చంద్రబాబు చేసింది శూన్యంఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవంలో జిఎమ్ఆర్ గారితో ఎందుకు మాట్లాడించలేదు?ఎర్ర బస్సు వ్యాఖ్యలపై తప్పుడు ప్రచారం..విశాఖ నుంచి విమానాశ్రయం వరకు రూ.4,000 టాక్సీ ఛార్జీలతో సామాన్యుడిపై భారం..2019 కుప్పం ఎయిర్‌పోర్ట్ ఏమైందో చంద్రబాబు చెప్పాలిచంద్రబాబును నిలదీసిన మాజీ మంత్రి అమర్నాధ్.విశాఖపట్నం: కూటమి ప్రభుత్వ రెండున్నరేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని, కేవలం పబ్లిసిటీ ఈవెంట్ మేనేజ్‌మెంట్, అబద్ధాల ప్రచారం, 'రెడ్ బుక్' రాజ్యాంగంతోనే కాలయాపన చేస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ధ్వజమెత్తారు. విశాఖపట్నం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సాక్షాత్తు ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలోనే సీఎం చంద్రబాబు, కూటమి నాయకులు ఒకటే అబద్ధపు స్క్రిప్ట్ చదువుతూ క్రెడిట్ చోరీకి పాల్పడ్డారని మండిపడ్డారు. 2019కి ముందు భూ సేకరణ, కాంట్రాక్టర్, ఫైనాన్షియల్ క్లోజర్, క్లియరెన్సులు లేకుండా కేవలం ఎన్నికల గారడీ కోసం శంకుస్థాపన చేసిన చంద్రబాబు, ఇప్పుడు భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు కొబ్బరికాయ కొట్టి, గుమ్మడికాయ కట్టి తమదే ఘనత అని చెప్పుకోవడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. వైఎస్. జగన్ హయాంలోనే రూ.1,000 కోట్లతో 2,700 ఎకరాల భూసేకరణ, నిర్వాసితులైన 4 గ్రామాల ప్రజలకు రూ.10 లక్షల చొప్పున పరిహారంతో పునరావాసం అందించడంతో పాటు, జిఎమ్ఆర్ ఇన్ కార్పొరేషన్ సహా డిజిసిఏ, ఎన్విరాన్ మెంట్ వంటి సకల అనుమతులు వచ్చాయని డాక్యుమెంట్లతో సహా స్పష్టం చేశారు. వైఎస్.జగన్ తెచ్చిన రూ.6,300 కోట్ల డెడికేటెడ్ రోడ్డు కారిడార్‌ను రద్దు చేసిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు విశాఖ నుంచి భోగాపురం వరకు రూ.4,000 టాక్సీ ఛార్జీలతో సామాన్యుడిపై భారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 17 ఏళ్ల పాలనలో చంద్రబాబు ఉత్తరాంధ్రను ఓటు బ్యాంకుగా వాడుకుని గిన్నిస్ బుక్ ప్రచారాలకే పరిమితమైతే, వైఎస్ జగన్ ఐదేళ్లలో ఉద్దానం వాటర్ ప్రాజెక్ట్, మూలపేట పోర్ట్, మెడికల్ కాలేజీలు, గిరిజన యూనివర్సిటీ, అదానీ డేటా సెంటర్, ఇన్ఫోసిస్ వంటి అనేక ప్రాజెక్టులతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నిలిపారని వివరించారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే...

**పిఎం మోదీ వేదికగా అబద్ధాల స్క్రిప్ట్:**
సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోదీ ముందే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి, సకల శాఖ మంత్రి నలుగురూ కలిసి ఒకటే అబద్ధపు స్క్రిప్ట్ చదివారు. గత రెండు సంవత్సరాలుగా ఏ వేదిక దొరికినా జగన్ నామస్మరణ చేయడమే పనిగా పెట్టుకున్న కూటమి నాయకులు, ప్రధాని ముందే అబద్ధాలు చెప్పడానికి వెనకాడలేదు. మోదీ ముందే ధైర్యంగా అబద్ధాలు చెప్పిన వీరు ప్రజలకు ఇంకెన్ని అబద్ధాలు చెప్తారో అర్థం చేసుకోవచ్చు.

**కొబ్బరికాయ కొట్టింది చంద్రబాబు... నిర్మించింది జగన్ :**
చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ కొబ్బరికాయ కొట్టింది నేనే, గుమ్మడికాయ కట్టింది నేనే అంటున్నారు. అవును, మీరు చేసింది ఆ రెండే! మధ్యలో మిగిలిన అసలైన నిర్మాణ పని అంతా వైఎస్ జగన్ చేశారు. కొబ్బరికాయ కొట్టడానికి, గుమ్మడికాయ కట్టి దానికి ముఖ్యమంత్రి అక్కర్లేదు, దారినపోయే ఎవడైనా కడతాడు. కానీ 2,700 ఎకరాల భూమి సేకరించి, అన్ని క్లియరెన్సులు తెచ్చి భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మించింది మాత్రం జగన్ మోహన్ రెడ్డి

**2019లో భూమీ లేదు, కాంట్రాక్టరూ లేదు – కేవలం శంకుస్థాపన రాళ్లే:**
2019లో టీడీపీ ప్రభుత్వం దిగిపోయే సమయానికి 2,007 ఎకరాలకు గాను సేకరించింది కేవలం 270 ఎకరాలు మాత్రమే. అంటే 10 శాతం భూమి కూడా లేదు. భూమి లేదు, కాంట్రాక్టర్ లేదు, జిఎమ్ఆర్ ఇన్ కార్పొరేషన్ లేదు, ఫైనాన్షియల్ క్లోజర్ లేదు.. ఏమీ లేకుండా ఫిబ్రవరి 2019లో చంద్రబాబు ఎవరిని మభ్యపెట్టడానికి శంకుస్థాపన చేశారు? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు వేసి తుప్పుపట్టిన వేలాది శంకుస్థాపన రాళ్లలాగే ఇది కూడా ఒక ఎన్నికల గారడీ. 130 కి పైగా లీగల్ ఇష్యూస్‌ను పరిష్కరించి, మే 2020లో జిఎమ్ఆర్ ఇన్ కార్పొరేషన్ చేయించి, రూ.1000 కోట్లు ఖర్చు పెట్టి ల్యాండ్ అక్విజిషన్, ఆర్ అండ్ ఆర్ పూర్తి చేసింది జగన్ ప్రభుత్వం.

**అన్ని అనుమతులూ వైఎస్ జగన్ హయాంలోనే :**
ఎన్విరాన్మెంటల్ క్లియరెన్సులు, ఫైర్, డిజిసిఏ, సేఫ్టీ క్లియరెన్సెస్ అన్నీ 2019–2024 నడుమ వైఎస్ జగన్ ప్రభుత్వంలోనే వచ్చాయి. 2023 మే 3న జగన్ ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన చేస్తూ 2026 నాటికి ఎయిర్‌పోర్ట్ పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చెప్పారు. అదే రోజు జిఎమ్ఆర్. కూడా 36 నెలల్లో పూర్తి చేస్తామన్నారు. నిన్నటి వేదికపై రూ.5,600 కోట్ల పెట్టుబడి పెట్టిన పారిశ్రామికవేత్త జిఎమ్ఆర్ ఎందుకు మాట్లాడనివ్వలేదు? ఆయన మాట్లాడితే నిజాలు బయటపడి, చంద్రబాబు క్రెడిట్ చోరీ దొరికిపోతుందనే భయంతోనే ఆయన నోరు నొక్కేశారు.

**డెడికేటెడ్ కారిడార్ క్యాన్సిల్...**



**రూ.4,000 టాక్సీ ఛార్జీలతో సామాన్యుడిపై భారం:**
వైఎస్ జగన్ హయాంలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్‌లో నితిన్ గడ్కరీ ద్వారా ప్రకటించిన రూ.6,300 కోట్ల 55 కి.మీల డెడికేటెడ్ కారిడార్ రోడ్డును ఈ ప్రభుత్వం రాగానే క్యాన్సిల్ చేసింది. గతంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నిర్మించినప్పుడు వైఎస్సార్ ఔటర్ రింగ్ రోడ్, పివిఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వే ఎలా నిర్మించారో, అలాగే వైజాగ్ నుంచి భోగాపురం ఎయిర్ పోర్టుకు రోడ్డు కనెక్టివిటీకి వైయస్.జగన్ ప్లాన్ చేస్తే ఈ కూటమి ప్రభుత్వం దాన్ని గాలికి వదిలేసింది. ఆదివారం వైజాగ్ నుంచి భోగాపురం వెళ్లడానికి రూ. 4,000 టాక్సీ ఛార్జ్ పడుతోంది. ఎయిర్‌పోర్ట్ నుంచి హైదరాబాద్ ఫ్లైట్ టికెట్ కంటే ఎయిర్ పోర్టు నుంచి విశాఖకు టాక్సీ ఛార్జే ఎక్కువైతే సామాన్యుడు ఎలా ప్రయాణిస్తాడు?

**రెడ్ బుక్ రాజ్యాంగం... గిన్నిస్ బుక్ ప్రచారం:**
ఈ రెండున్నరేళ్ల కూటమి పాలనలో రాష్ట్రానికి మిగిలింది చంద్రబాబు 'రెడ్ బుక్', 'గిన్నిస్ బుక్', 'ఫేస్‌బుక్' మాత్రమే. డాన్సులు, యోగాలు చేయించి గిన్నిస్ బుక్ వచ్చిందని గొప్పలు చెప్పుకోవడం కాదు. ప్రపంచంలోనే అత్యంత పెద్ద ఎత్తున అబద్ధాలు చెప్పినందుకు, రియల్ ఎస్టేట్ రాజధాని పేరిట లక్ష ఎకరాలు సేకరించినందుకు చంద్రబాబు కి గిన్నిస్ బుక్ రికార్డు ఇవ్వాలి. రాజ్యాంగాన్ని పక్కన పెట్టి అబద్ధాల మీద, పబ్లిసిటీ ఈవెంట్ మేనేజ్‌మెంట్ మీద బ్రతికేస్తున్నారు.

**ఉత్తరాంధ్రకు చంద్రబాబు శూన్యం... అభివృద్ధి జగన్ మార్క్:**
17 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఉత్తరాంధ్రకు ఏం చేశారో ఒక్కటైనా చెప్పగలరా? అని గుడివాడ అమర్నాద్ నిలదీశారు. ఐదేళ్లలో వైఎస్ జగన్ ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్, రూ.750 కోట్ల వాటర్ ప్రాజెక్ట్, మూలపేట పోర్ట్, విజయనగరం, పార్వతీపురం, పాడేరు, నర్సీపట్నం మెడికల్ కాలేజీలు, గిరిజన యూనివర్సిటీ, ఒబరాయ్ రిసార్ట్స్, ఇన్ఫోసిస్, అదానీ డేటా సెంటర్లను తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా సీఎం చంద్రబాబు.. క్రెడిట్ చోరీ మానుకుని ప్రజలకు కావాల్సిన ఎయిర్ పోర్టు కనెక్టివిటీ రోడ్లు, సౌకర్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ సమావేశంలో మాజీ శాసన సభ్యులు చింతలపూడి వెంకట రామయ్య , ఎస్.ఇ.సి సభ్యులు రవి రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి గండి రవి కుమార్ పాల్గొన్నారు .

## ఘనంగా ప్రారంభమైన 'కంబాల' బంగారు వరలక్ష్మి కానుక -4 లక్కీడ్రా కార్యక్రమం..!!



**కోరుకొండ, నేటి శుభోదయ :** బంగారు వరలక్ష్మి కానుక – 4లక్కీ డ్రా కార్యక్రమం ఈ నెల 3వ తేదీన గోకవరంలో ప్రార ంబించిన ట్లు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ–1 కంబాల శ్రీనివా సరావు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళా భక్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతో గత మూడు సంవత్సరాలు నుంచి బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా బంగారు వరలక్ష్మి కనుక –4 శ్రీకారం చుట్టామన్నారు. ఈ నెల 3వ తేదీన గోకవరం–రాజమండ్రి రహదారిలోని కే.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5:00 వరకు లక్కీడ్రా కార్యక్రమం నిర్వహించి, గెలుపొందిన మహిళామూర్తులకు వరలక్ష్మి రూపులను ఉచితంగా అందజేస్తామన్నారు. 2023 సంవత్సరంలో శ్రావణమాసంలో వరలక్ష్మి వ్రతం చేసుకొనే మహిళల కోసం ఈ బంగారు వరలక్ష్మి కానుకను ప్రజల ముందుకు తీసుకువచ్చానని వెల్లడించారు. ఈ కార్యక్రమం ఎంతో విజయవంతం కావడంతో మూడు సంవత్సరాల నుండి దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా ప్రారంభిస్తున్నామన్నారు.. ఇటువంటి కార్యక్రమాన్ని ఇప్పటికి వరకు ఎవరు కూడా నిర్వహించలేదన్నారు. ఈ బంగారు వరలక్ష్మి లక్కీ డ్రాలో కులమతాలకు అతీతంగా ముస్లిం, క్రిస్టియన్లకు బంగారు రూపులు ఇవ్వడం జరిగిందన్నారు. గత ఏడాది డ్రాలో గెలవక పోయిన కూడ కొంత మంది ముస్లిం మహిళలకు బంగారు వరలక్ష్మి రూపులు ఇవ్వడం జరిగిందన్నారు. అందరు కూడా లక్ష్మీదేవిని ఎంతో గౌరవిస్తారని అన్నారు. ఈ నెల 3వ తేదీన గోకవరం, 4వ తేదీన గోకవరం చుట్టు పక్కల గ్రామాలు, 5వ తేదీన ఇందుకూరు పేట, 6,7,8వ తేదీల్లో కోరుకొండ గ్రామంలోని సుబ్రహ్మణ్యం స్వామి మైదానం, 9వ తేదీన శ్రీరంగపట్నం, 10,11,12 వ తేదీల్లో సీతానగరం జీవీకే ఫంక్షన్ హాల్ లో, 13వ తేదీన అడ్డతీగల, 14వ తేదీన రంపచోడవరంలో, 17,18,19 తేదీల్లో రాజానగరం మాధవి ఫంక్షన్ హాల్లో ఈ బంగారు వరలక్ష్మి కానుక లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందని తెలుపారు..

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి సుబ్బారావు (డీలర్) మృతి..!



**కోరుకొండ, నేటి శుభోదయ :** కోరుకొండ మండలం పశ్చిమ గొనగూడెం గ్రామానికి చెందినతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి సుబ్బారావు సోమవారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆయన కొంతకాలంగా స్వల్ప అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈరోజు తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల గ్రామస్తులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు దిగ్భ్రాంతికి గురయ్యారు. స్వర్గీయ సుబ్బారావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. సుబ్బారావు మొదటినుంచి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారు. పశ్చిమ గొనగూడెం గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేసారు. ఆయన మృతి పట్ల టైలర్స్ యూనియన్ సభ్యులు, టిడిపి నాయకులు, మిత్రులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## వాలంటరీ వ్యవస్థకి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలి - వార్డు, వాలంటరీ కమిటీ డిమాండ్



**చింతూరు, నేటి శుభోదయ :** వాలంటరీ వ్యవస్థకి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని వాలంటరీ, వార్డ్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం చింతూరులో జరిగిన సీఐటీయూ అనుబంధ సంఘం గ్రామ, వార్డ్ వాలంటీర్స్ మండల కమిటీ సమావేశంలో అధ్యక్షత సోడి .దుర్గారావు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ వార్డు వాలంటీర్ల యూనియన్ (అనుబంధ సంఘం సిఐటియు ) మండల కార్యదర్శి కలముల. మహేష్ మాట్లాడుతూ ఎన్నికలో ఇచ్చిన హామీ నిలబెట్టు కోవాలి వాలంటీర్స్ ని విధులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.బకాయి పడ్డ వేతనాలు చెల్లించాలని,ఈనెల చివరి తేదీలలో అసెంబ్లీ సమావేశాలలో వాలంటీర్స్ కోసం చర్చించి బడ్జెట్ కేటాయించాలని,వాలంటీర్స్ కి ఇచ్చిన మాట నిలబెట్టకపోతే రాష్ట్ర నలుమూలల భారీ ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు . చలో విజయవాడ రణభేరి అసెంబ్లీ ముట్టడికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాలంటీర్లను కదిలించుకుని ముట్టడి చేస్తామని హెచ్చరిక జారీ చేస్తూ .. వాలంటీర్లకు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి వాలంటరీ వ్యవస్థని రోడ్డున పడేయడం జరిగిందని విమర్శించారు.వైసిపి ప్రభుత్వం అన్యాయం చేసిందని . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నెలకు రు.10వేలు ఇస్తామని ఎలక్షన్ ముందు హామీలు ఇచ్చారని . ఇప్పుడు రెండు సంవత్సరాల కావస్తున్నా వాలంటీర్ల వ్యవస్థ కోసం ఊసే ఎత్తకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాలంటీర్లు చలో విజయవాడ అసెంబ్లీ సమావేశాల ముట్టడికి కార్యక్రమం కి సిద్ధంగా అవుతున్నారని, ఈ కూటమి ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రామ్ రెడ్డి, గడ్డల .వన రాజ్ , వేక. రాజ్ కుమార్ తదితర వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

### - రోటరీ క్లబ్ అధ్యక్షుడు గుళ్ళపల్లి కిరణ్ బాబు




**గుడివాడ, నేటి శుభోదయ :** రోటరీ క్లబ్ నిర్వహించే ఉచిత వైద్యశిబిరాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు గుళ్ళపల్లి కిరణ్ బాబు కోరారు. సోమవారం స్థానిక పామర్రు రోడ్డులోని కోతి బొమ్మ సెంటర్ వద్ద ఉన్న ప్రభావతి గార్డెన్స్ లో రోటరీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. స్వర్గీయ లక్ష్మి పెరుమాళ్ళు, భార్య ప్రభావతి,స్వర్గీయ చలసాని చౌదరి రాయన్ ల జ్ఞాపకార్థం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో సిద్ధార్థ మెడికల్ కళాశాల వైద్యులు పాల్గొని ఎముకలు, మోకాళ్ల నొప్పులు, బిపి, షుగర్, ఊపిరితిత్తుల సమస్యలపై పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలు తో పాటు 68 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా రోటరీ కార్యదర్శి గండు నరేష్ లు మాట్లాడుతూ విభిన్న రకాల ఆరోగ్య సమస్యలతో ఆకస్మిక మరణాలు సంభవిస్తున్న నేటి తరుణంలో ముందస్తుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు సిహెచ్ సూర్యచంద్ర రావు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు

## గుడివాడ 30వ వార్డు ధనియాలపేటలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటన



**గుడివాడ, నేటి శుభోదయ :** ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి వీధికి అభివృద్ధి కూటమి ప్రభుత్వ నినాదమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.అందరం కలిసి గుడివాడను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుకుందామని ప్రజానీకానికి ఆయన పిలుపునిచ్చారు.గుడివాడ 30వ వార్డు ధనియాలపేటలో సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విస్తృతంగా పర్యటించారు.ముందుగా ధనియాలపేటలో 3 కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 90 శాతానికి పైగా పూర్తయి తుది దశకు చేరుకున్న ధనియాలపేట మెయిన్ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని మున్సిపల్ డీఈ సతీష్ చంద్ర ఎమ్మెల్యే రాముకు వివరించారు. అనంతరం కూటమి శ్రేణులతో కలిసి వార్డులో టీడీపీ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము చేపట్టారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసిన సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలపై ప్రచార కరపత్రాలను కూడా ఆయన ఇంటింటికి పంపిణీ చేశారు.ధనియాలపేటలో చిరకాలంగా ఉన్న రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీటి సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాముకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.ప్రధాన సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపిన ప్రజలు,అంతర్గత రహదారుల సమస్యలను కూడా వెసులుబాటును బట్టి పరిష్కరించాలని ఎమ్మెల్యే రాముకు విజ్ఞప్తి చేశారు.పర్యటనలో భాగంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజును ఎమ్మెల్యే రాము పరామర్శించి ఆరోగ్య సమాచారం అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ధనియాలపేటలో చిరకాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడమే మన లక్ష్యంగా 3 కోట్లతో చేపట్టిన పనులు తుది దశకు చేరుకున్నాయనీ చెప్పారు.రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు – ఈ మూడు ప్రధాన సమస్యలు పరిష్కరిస్తేనే గుడివాడ అభివృద్ధి సాధ్యమవుతుందనీ,అన్నారు.అందరం కలిసి గుడివాడను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుకుందామని ,దీనికి ప్రజల సహకారం ఎంతో అవసరమని పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను 90శాతం పైగా అమలు చేస్తోందన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి వీధికి అభివృద్ధి కూటమి నినాదమని స్పష్టం చేశారు.అంతర్గత రోడ్ల సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే రాము అన్నారు. మీరు చేసే ప్రతి అభివృద్ధి పనులకు మేము మద్దతుగా ఉంటాం అంటూ స్థానిక ప్రజలందరూ ఒకే మాటగా ఎమ్మెల్యే రాము వ్యాఖ్యలకు బదులిచ్చారు.ఈ పర్యటనలో టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పంచుమర్తి శ్రీనివాసరావు, రామిదేని వేణుబాబు, వంగపండు ఆదినారాయణ,దేవాది నాగేశ్వరరావు, శ్రీనివాసరావు,పమిడి సుబ్రమణ్యం, జనసేన సుభాషిని, నరేంద్ర,కోడూరు ప్రభు, పోలాసి ఉమయ్య, నాగేశ్వరరావు , మార్గాన్ని లలిత,రేలా నరేంద్ర,జె. ఎస్. పి. చోటు,కూటమి నాయకులు, 30వ వార్డు క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులు, కూటమి నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జనసైనికుడి పాడే మోసిన ఎమ్మెల్యే 'బత్తుల'..!!

**కోరుకొండ, నేటి శుభోదయ :** రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ దగ్గర ఎడిటర్గా ఎంతో నిబద్ధతతో, చురుగ్గా పనిచేసే పొట్టిలంక జనసైనికుడు ఆకుల శివ నిన్న రాత్రి జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల నియోజకవర్గంలో తీవ్ర విషాదం అలుముకుంది. ఎల్లప్పుడూ వెంటే ఉంటూ సేవలందించిన శివ ఇకలేరనే వార్త ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణని, తోటి సహచరులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.తన ప్రతిభతో, కష్టపడే తత్వంతో కుటుంబానికి ఆసరాగా ఉండాల్సిన యువకుడు ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం జీర్ణించుకోలేకుండా ఉంది. తన ఎడిటర్, కుటుంబ సభ్యుడిగా మెలిగిన శివ అకస్మాత్తుగా మరణించారనే వార్త తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఓదార్చలేని ఈ విషాద సమయంలో శివ కుటుంబానికి నేనున్నానంటూ భరోసా ఇచ్చారు.ఒక నాయకుడిగా కాకుండా, స్వయంగా పెద్ద దిక్కుగా నిలబడి అన్నీ తానే అయి దగ్గరుండి అంత్యక్రియలు మరియు అన్ని కార్యక్రమాలను బత్తుల బలరామకృష్ణ స్వయంగా పర్యవేక్షించారు. ఆ అంతులేని ఆవేదనతోనే స్వయంగా శివ పాడె మోసి, శివ పార్థివ దేహానికి అశ్రునయనాలతో ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. 'నా వెంటే ఉంటూ.. కుటుంబ సభ్యుడిగా మెలిగిన శివ ఇకలేడనే నిజం నన్ను కలచివేసింది. ఎంతో భవిష్యత్తు ఉన్న శివ ఇలా అర్ధాంతరంగా వెళ్ళిపోవడం తీరని లోటు. శివ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను.. అన్నారు.శివ అకాల మృతి పట్ల రాజానగరం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ.. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు...ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్, నాతిఫామ్ దొరబాబు, దేవన దుర్గాప్రసాద్ (డి.డి), నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,“D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .

## పిజిఆర్ఎస్ అర్జీలను అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించాలి..

- **జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్..**



**అనంతపురం, నేటి శుభోదయ :** నేటి శుభోదయప్రతి సోమవారం ప్రతిష్టా త్మకంగాజరిగేప్రజాసమస్యల పరిష్కారవేదికపిజిఆర్★ ఎస్ ద్వారా బాధి తులకు భరోసా కల్పించే విధంగా ఆయా శాఖలజిల్లా" అధికారు లు వ్యక్తిగతంగా అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) రెవెన్యూ క్లినిక్ కార్యక్ర మాలకుసంబంధించిన అర్జీలను ప్రజల నుండి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్, డిఆర్ఓ మా లోలా,ఎస్ డి సి లు రామ్మోహన్, కిరణ్మయి, మల్లికార్జున్ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతోనిర్మాత్మక చర్యలు తీసుకొని ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించిన సమస్యలను పరిశీలించి శాఖ పరమైన చర్యలు తీసుకొని వాటిని ఎప్పటికప్పుడు పరి ష్కరించాలనిఆదేశించారు. ముఖ్యంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రతి దరఖాస్తును నిర్ణీత వ్యవధిలోగా పరిష్కరిం చాలన్నారు. అలాగే అర్జీలకు ఎండాస్మెంట్ చేసి సంబంధిత శాఖల వివరాలు స్పష్టంగా ఇవ్వాలన్నారు. పిజిఆర్ఎస్పై క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాల ప్రవేశ నిష్క్రమణ ప్రాంతాలలో క్యూఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సేవను మరింతగా సంతృప్తికరంగా ప్రజా సమస్యలను వేగంగా పారదర్శకంగా నిబంధనల మేరకు పరిష్కరించడమే లక్ష్యంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించే అర్జీలనుఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయవద్దని ,అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఎవరైనా ఫిర్యాదు చేస్తే సంబంధిత అధికారిపై విచారణ చేసి తక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. పి జి ఆర్ ఎస్ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని ఈ అంశంలో ఆయా డివిజన్ స్థాయి అధికారులు కూడా ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తర ములను తప్పనిసరిగా ఈ–ఆఫీస్ విధానంలో కొనసాగించాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా వివిధ సమస్యలతో మొత్తం 699 అర్జీలు రాగా ఇందులో రెవెన్యూ సమస్యలకు సంబంధించినవి286 వరకు అర్జీలు వచ్చాయి.

## శ్రీ జగన్మాత సన్నిధిలో కొనసాగుతున్న మహిళా భక్తుల రద్దీ



**విజయవాడ, ఆగస్టు 3, నేటి శుభోదయ :** శ్రీ కనకదుర్గమ్మ వారిని ఇంటి ఇలవేల్పుగా, ఆడపడుచుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, గాజులు, చీర,సారెలతో ఇంద్ర కీలాద్రికి పై ఆషాఢ సారె 20వ రోజు సోమవారం శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో మహిళా భక్తుల రద్దీ విశేషంగా పెరిగింది.– సాయంత్రం 5 గంటల వరకు 48 సారె బృందాలు రాగా 18432 మంది భక్తులు సారె ను సమర్పించారు. సారె బృందాలకు ఉచిత దర్శనం, వేద పండితులు వేదాశీర్వచనం అందజేసారు.

## తల్లిపాలే తొలి టీకా.. శిశువుకు సంపూర్ణ రక్షణ



**పులిచెర్ల, ఆగష్టు 3, నేటి శుభోదయ :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా పులిచెర్ల మండలంలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో వాణిశ్రీదేవి మాట్లాడుతూ పుట్టిన గంటలోపే శిశువుకు ముర్రుపాలు ఇవ్వడం అత్యంత అవసరమని తెలిపారు. తొలి పాలు శిశువుకు తొలి టీకా వంటివని, వాటిలో వ్యాధినిరోధక శక్తి అధికంగా ఉంటుందని చెప్పారు. శిశువుకు తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే అందించాలని, బాలింతలు పోషకాహారం తీసుకుంటే శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు విజయలక్ష్మి, సుహాసిని, ఏఎన్ఎం రాణి, ఆశా కార్యకర్తలు సుగుణ, శివరాణి, అంగన్వాడీ కార్యకర్త ముబీనతో పాటు గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

### - ఏ ఒక్క ఓటు వృధా కాకూడదు బిజెపి నేతల పిలుపు



**తాడేపల్లిగూడెం, నేటి శుభోదయ :** స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి నేతలు కార్యకర్తలు సన్నద్ధం కావాలని, ఓటర్ల జాబితాలో అర్హులైన వారే ఏ ఒక్క ఓటు వృధా కాకుండా జాగ్రత్త వహించాలని బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ తాడేపల్లిగూడెం పట్టణ కార్యాలయంలో సోమవారం జరిగిన నెలవారి సమావేశానికి బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. బిజెపి జిల్లా ఇన్చార్జి రేలంగి శ్రీదేవి మాట్లాడుతూ త్వరలో జరగనున్న మున్సిపల్, పంచాయతీ స్థానిక సంస్థలు ఎన్నికలకు సన్నద్ధం కావాలని సూచించారు. ఇందుకు అనుగుణంగా ఓటర్ల జాబితాలో సమగ్ర సవరణ నమోదు కార్యక్రమం రెండో దశలో ముసాయిదా ఓటర్ల జాబితాలను పరిశీలించి అర్హులైన వారి పేర్లను పరిశీలించి, లేకుంటే వాటిని తిరిగి నమోదు చేసేలా కృషి చేయాలని కోరారు. బిజెపి నాయకులు కార్యకర్తలు సమైక్యంగా కృషిచేసి మరింత బలోపేతం చేయాలన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి మాట్లాడుతూ సంస్థాపరంగా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ముసాయిదా ఓటర్ల జాబితాలతో ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన వారి ఓట్లు గల్లంత కాకుండా జాగ్రత్త వహించాలన్నారు. చనిపోయిన వారు స్థానికంగా నివాసం లేనివారే పేర్లు జాబితాలో ఉంటే అభ్యంతరం తెలుపుతూ వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకొనేల అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. శక్తి కేంద్రాల ఇన్చార్జిల నియామకాలు సత్వరం పూర్తిచేసి బూత్ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని, నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల దృష్టి తీసుకువెళ్లాలని కోరారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగి రెడ్డి ఆదిలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పోలింగ్ బూత్, శక్తి కేంద్రాలు స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు సమన్వయంగా కృషి చేయాలని సూచించారు. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియ చెప్పాలని కోరారు. ప్రజలకు మరింత చేరువయ్యేలా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింధు పైడికొండల, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు కర్రి ప్రభాకర్ బాలాజీ, గట్టిం మాణిక్యాలరావు, పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, కావ్యరెడ్డి, కసిరెడ్డి నాగదుర్గ, మహిళమోర్చ పట్టణ అధ్యక్షురాలు గోకా మహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సన్నిధి నా గదుర్గ,రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు అడపా రమేష్,బి ఎల్ ఏ–1 పాటే నాగేశ్వర రావు, ముప్పిడి సురేష్ రెడ్డి,ఎస్విరంగారావు,పదాధికారులు పాల్గొన్నారు.

## పంట బీమా తప్పనిసరిగా చేయించుకోవాలి

- **నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగుచేయాలి : జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**



**మచిలీపట్నం: ఆగస్టు 3, నేటి శుభోదయ :** నీటి లభ్యతపై అనిశ్చిత పరిస్థితులు ఉన్న నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేపట్టాలని, ప్రతి రైతు తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి సూచించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్ నుంచి రైతులను ఉద్దేశించి వీడియో సందేశం విడుదల చేసిన కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది సూపర్ ఎల్నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదైందని, కాలువల ద్వారా నీటి సరఫరా కూడా పరిమితంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రబీ పంటల సాగుపై రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట దిగుబడి తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది పంట బీమా అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు పంట బీమా చేయించుకోవడం ద్వారా నష్టాల నుంచి ఆర్థిక రక్షణ పొందవచ్చని చెప్పారు.పంట రుణాలు తీసుకునే రైతులు సంబంధిత బ్యాంకుల ద్వారా, ఇతర రైతులు గ్రామ, వార్డు సచివాలయాలు లేదా సహకార సంఘాల ద్వారా పంట బీమా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలని, తద్వారా ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలను ఎదుర్కొనే భరోసా పొందాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## విద్యార్థుల భద్రత, సంక్షేమం, నాణ్యమైన విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి



**గుడివాడ, నేటి శుభోదయ :** పిల్లల హక్కుల పరిరక్షణ, నాణ్యమైన విద్య, సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించడంలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు వి. గాంధీ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం గుడివాడ డివిజన్ పరిధిలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఎంపీయూపీ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ హాస్టళ్లను ఆయన విస్తృతంగా సందర్శించారు. గుడ్లవల్లేరు, కౌతవరం, నందివాడ, బేతవోలు తదితర ప్రాంతాల్లోని విద్యాసంస్థలను పరిశీలించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులకు అందుతున్న విద్య, వసతి, పోషకాహారం, తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్వహణ, భద్రతా చర్యలు, పరిశుభ్రత, హాజరు నమోదు, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాల అమలును పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించిన వి. గాంధీ బాబు వారి చదువులు, ఆరోగ్యం, హాస్టల్ సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం,ఉపాధ్యాయుల బోధన, ఇతర సమస్యల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎటువంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, సంక్షేమ హాస్టళ్లలో పిల్లలకు సురక్షితమైన, పరిశుభ్రమైన, అనుకూలమైన వాతావరణం కల్పించడంతో పాటు వారి హక్కుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. పిల్లల పట్ల సానుభూతితో వ్యవహరిస్తూ, వారి విద్యాభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ, మానసిక వికాసంపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును నిరంతరం పర్యవేక్షించాలని, హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం, తాగునీరు, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. పిల్లల సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ తనిఖీల సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి కిషోర్, ప్రొటెక్షన్ ఆఫీసర్ మధుబాబు, చైల్డ్ హెల్ప్లైన్ కోఆర్డినేటర్ నాగరాజు, సంబంధిత సీడీపీవోలు, సూపర్వైజర్లు, రెవెన్యూ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంక్షేమ వసతి గృహాల వార్డెన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక(PGRS) కార్యక్రమానికి 125 ఫిర్యాదులు..!!

- **ప్రతీ సోమవారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీ ఆర్ ఎస్) కు సోమవారం 125 ఫిర్యాదులు రావడం జరిగినది**



**విశాఖపట్నం, ఆగస్టు 3, నేటి శుభోదయ :**
ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీ ఆర్ ఎస్ ) కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ డ్రా .శంఖబ్రత భాగ్చి, ఐ.పీ.ఎస్., ప్రత్యక్షముగా నగర పోలీసు సమావేశమందిరం నందు ఉండి, నగర సబ్–డివిజన్ ఏ.సి.పి లు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు.సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీ ఆర్ ఎస్ ) కార్యక్రమానికి 125 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు కమిషనర్ అందజేసినారు. సిపి ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీ ఆర్ ఎస్ ) కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# గవర్నమెంట్ కాలేజీలో ఈవ్-టీజింగ్ చేస్తున్న 5 గురు వ్యక్తుల అరెస్ట్ - కేసు నమోదు..!!

- **భీమిలి గవర్నమెంట్ కాలేజీ వద్ద ఆడపిల్లలను ఈవ్-టీజింగ్ చేస్తున్న 5 గురు వ్యక్తులను భీమిలి పోలీసులు అదుపులోకి `తీసుకున్నారు.**



**విశాఖపట్నం, ఆగస్టు 3, నేటి శుభోదయ :**
సమాచారం అందుకున్న వెంటనే సి.ఐ దివాకర్ యాదవ్ ఆదేశాల మేరకు పోలీసులు స్పాట్ కి చేరుకుని నిందితులను పట్టుకున్నారు. మొదట వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇవ్వడం జరిగింది.అనంతరం వారిపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టారు.మహిళల భద్రతకు భీమిలి పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తారని, కాలేజీలు, పాఠశాలల చుట్టూ ప్రత్యేక నిఘా ఉంటుందని సి.ఐ తెలిపారు.ఎవరైనా ఈవ్–టీజింగ్ కు గురైతే వెంటనే 100 లేదా 181 ఉమెన్స్ హెల్ప్లైన్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# దుబాయ్ కేంద్రంగా నడుస్తున్న అంతర్రాష్ట్ర సైబర్ మోసాల ముఠాకు మ్యూల్ బ్యాంక్ ఖాతాలు సరఫరా చేసిన ముగ్గురు అరెస్ట్

- **నకిలీ ట్రేడింగ్ యాప్ ద్వారా రూ.52.16 లక్షల మోసం ఛేదించిన విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు**







**శాఖపట్నం,ఆగస్టు 3, నేటి శుభోదయ :**
విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శ్రీ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్., మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ వారి ఆదేశాల మేరకు, విశాఖపట్నం సిటీ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ పోలీసులు సీ ఆర్ .నెంబర్ .53/2026 యూ /ఎస్ 112(1), 318(4 319(2) ఆర్ / డబ్ల్యు 61(2) బి న్ ఎస్ మరియు సెక్షన్ .66– సీ , 66– డి అఫ్ ఐటీ యాక్ట్ కింద నమోదు చేసిన కేసులో కీలక పురోగతి సాధించారు. సాంకేతిక ఆధారాలు, బ్యాంక్ లావాదేవీల విశ్లేషణ మరియు ఫీల్డ్ ఇన్వెస్టిగేషన్ ఆధారంగా సైబర్ నేరాలకు మ్యూల్ బ్యాంక్ ఖాతాలను సరఫరా చేసిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, గౌరవ న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం వారికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.ఈ కేసులో విశాఖపట్నంలోని ఒక విద్యాలయంలో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న వ్యక్తిని గుర్తు తెలియని నిందితులు వాట్సాప్ ద్వారా సంప్రదించి, అమెరికా స్టాక్ మార్కెట్ నిపుణులమని నమ్మబలికారు. అనంతరం "సెలతోరో ఇన్ " అనే నకిలీ ట్రేడింగ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి, ప్రారంభంలో తప్పుడు లాభాలు చూపిస్తూ విశ్వాసం కల్పించారు. తరువాత భారీ లాభాలు వస్తున్నాయని నమ్మించి, షేర్లు మరియు ఐ పి ఓ ల పేరుతో పలుమార్లు పెట్టుబడులు పెట్టించారు. చివరకు మొత్తం రూ.51,25,000/– మోసం చేసినట్లు తేలింది. ఇదే విధానంలో మరో బాధితుడు రూ.91,500/– కోల్పోయాడు. ఈ ఇద్దరు బాధితుల నుంచి మొత్తం రూ.52,16,500/– మోసపోయినట్లు దర్యాప్తులో వెల్లడైంది.దర్యాప్తులో భాగంగా బాధితుని నుంచి బదిలీ అయిన రూ.5,00,000/– ఒక లేయర్–1 బ్యాంక్ ఖాతా ద్వారా మరొక లేయర్–2 ఖాతాకు బదిలీ అయినట్లు గుర్తించారు. ఆ ఖాతాల, కే, వై, సీ, వివరాలు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు, మొబైల్ టవర్ లొకేషన్‌లు, సాంకేతిక ఆధారాలను విశ్లేషించి తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తుల ప్రమేయాన్ని గుర్తించారు. వారికి నోటీసులు జారీ చేసి విచారించగా, అధిక కమిషన్ ఆశతో తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు పరిచయస్తుల బ్యాంక్ ఖాతాలను సేకరించి సైబర్ నేరగాళ్లకు మ్యూల్ ఖాతాలుగా అందించినట్లు వెల్లడైంది.దర్యాప్తులో లభించిన ఆధారాల ప్రకారం, అరెస్ట్ అయిన నిందితులు:సయ్యద్ అలీ అబ్బాస్ హుస్సేన్ జాఫ్రీ – హైదరాబాద్దేక్ యూసుఫ్ – హైదరాబాద్జాకీర్ హుస్సేన్ – హైదరాబాద్అనే వారు, విదేశాలలో (దుబాయ్) ఉన్న షైబాజ్, సులేమాన్ తదితర పరారీలో ఉన్న నిందితుల సూచనల మేరకు మ్యూల్ బ్యాంక్ ఖాతాలను సేకరించి, వాటి ద్వారా సైబర్ మోసాలకు సంబంధించిన నిధులను స్వీకరించడం, నగదు రూపంలో ఉపసంహరించడం, యూ పి ఐ , డిమాండ్ డ్రాఫ్ట్ మరియు హవాలా మార్గాల ద్వారా తరలించడం చేసి కమిషన్ పొందినట్లు దర్యాప్తులో తేలింది.నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లలో వాట్సాప్ చాట్లు, బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన వివరాలు మరియు ఇతర డిజిటల్ ఆధారాలు లభించాయి. వాటిని స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపించారు

# డోర్ టూ డోర్ కార్యక్రమంలో బొండా రవితేజ



**విజయవాడ, ఆగస్టు 3 , నేటి శుభోదయ :**
ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు తనయుడు బోండా రవితేజ ఆధ్వర్యంలో 58వ డివిజన్ అధ్యక్షులు పిరియా సోమేశ్వర రావు, డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ అలా తారక రామారావు, ఎరుబోతు శ్రావణి, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షురాలు బొమ్మదేవర రత్నకుమారి, జి.స్వరూపారాణి కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం తోటవారి వీధిలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని, కూటమి ప్రభుత్వ పరిపాలన అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ప్రజలు చెప్పటం హర్షించ తగ్గ విషయం అని బోండా రవితేజ అన్నారు.

# మల్కాపురం పోలీసుల చాకచక్యంతో మిస్సింగ్ బాలుడు క్షేమంగా గుర్తింపు

## -తల్లిదండ్రులకు అప్పగింత



**విశాఖపట్నం, ఆగస్టు 3, నేటి శుభోదయ :**
విశాఖపట్నం నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మల్కాపురం పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం.105/2026, యూ /ఎస్ బాయ్ మిస్సింగ్ కేసు నమోదు అయింది.బట్టిన సంపత్ త్రివిక్రమ్ (17 సంవత్సరాలు), తండ్రి: నూకరాజు, ఈ నెల 13-07-2026న ఇంటి నుండి వెళ్లిపోయాడు. తన స్నేహితులతో ఫోన్‌లో మాట్లాడిన అనంతరం కాశీ దర్శనానికి వెళ్లినట్లు విచారణలో తెలిసింది.బాలుడి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, మల్కాపురం సీఐ పర్యవేక్షణలో, పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం (సైంటిఫిక్ అండ్ టెక్నాలజీ బేస్డ్ ఇన్వెస్టిగేషన్ ) వినియోగించి మిస్సింగ్ బాలుడిని 03-08-2026న గుర్తించి, సురక్షితంగా విశాఖపట్నానికి తీసుకువచ్చారు.ఆ సమయంలో బాలుడి తల్లిదండ్రులు అందుబాటులో లేకపోవడంతో, చట్టపరమైన నిబంధనల మేరకు బాలుడిని జువెనైల్ హోమ్‌లో ఉంచారు. అనంతరం సోమవారం బాలుడిని అతని తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించారు.ఈ కేసు దర్యాప్తును ఏ ఎస్ ఐ -492 కె.డబ్ల్యూ. డేవిడ్ సమర్థవంతంగా నిర్వహించారు.మల్కాపురం పోలీసులు తక్షణ చర్యలు తీసుకొని మిస్సింగ్ బాలుడిని క్షేమంగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడంతో వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆలయ ధర్మకర్త దుంగ దేవన్ రాజును ఘనంగా సత్కరించిన

## -శ్రీ జై దుర్గ అమ్మవారి ఆలయ కమిటీ




**విశాఖపట్నం, ఆగస్టు 3, నేటి శుభోదయ**
పారిశ్రామిక ప్రాంతం జీ వీ ఎం సీ 61 వ వార్డు పరిధిలో జనతా కాలనీ మెయిన్ రోడ్ నందు కొలువైయున్న శ్రీ జై దుర్గ అమ్మవారి ఆలయ కమిటీ ఆదివారం జనసేన పార్టీ ఆఫీసులో ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ , శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం (జింక్), ఆలయ ధర్మకర్త మరియు జనసేన పార్టీ 61వ అధ్యక్షులు దుంగ దేవన్ రాజు ను సాంప్రదాయకంగా గౌరవించి కండువా వేసి అమ్మవారి మెమోటో అందజేసి ఘనంగా సత్కరించారు, ఆలయ కమిటీ పెద్దలు మాట్లాడుతూ.. శ్రీ జయ దుర్గ అమ్మవారి రజతోత్సవంలో భాగంగా ఆర్థిక సహాయం అందజేసిన దాతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు, ఆలయ ధర్మకర్త దేవన్ రాజు మాట్లాడుతూ.. తల్లి దీవెనలు అందరిపై ఉండాలని ప్రార్థిస్తూ.. ఆలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి వెంకట్రావు , సిహెచ్ తారకేశ్వర్ , బి రాము , టి అభినేష్ , జన సైనికులు, వీర మహిళలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చుక్కపల్లి విజయ్ కుమార్ మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే బొండా ఉమా




**విజయవాడ, ఆగస్టు 3 , నేటి శుభోదయ :**
36వ డివిజన్ గాంధీనగర్ పాపులర్ షూమార్ట్ అధినేత చుక్కపల్లి పిచ్చయ్య మూడవ కుమారులు చుక్కపల్లి విజయ్ కుమార్ ఆకస్మిక మరణం అత్యంత బాధాకరమని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా విజయ్ కుమార్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.విజయ్ కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఈ కష్టకాలంలో మనోధైర్యం కలగాలని ఉమా భగవంతుడిని ప్రార్థించారు.

## గాయని సుస్మిత కు ఎమ్మెల్యే అభినందనలు



**స్వర్ణ తాడేపల్లిగూడెం, ఆగస్టు 3 , నేటి శుభోదయ :**
భక్తి సంగీత కార్యక్రమాల ద్వారా హిందూ సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తున్న చిక్కాల సుస్మిత ను స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అభినందించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం సురాగవర్ధిని బృందం సభ్యులు ఎమ్మెల్యే ను మర్యాద పూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్యాత్మిక సంస్థ వ్యవస్థాపకులు పండిట్ రవిశంకర్ గురూజీ స్ఫూర్తితో చిక్కాల సుస్మిత ఆధ్వర్యంలో సురాగవర్ధిని బృందం తాడేపల్లిగూడెం లో జూలై 26న 'భజన జామింగ్ 'కార్యక్రమం నిర్వహించి భక్తి సంగీతం ద్వారా ప్రజలలో ఆధ్యాత్మిక చైతన్యం కలిగించారని అన్నారు.ఉద్యోగులు, వ్యాపారులు, వైద్యులు, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు, కార్మిక, కర్షక, శ్రామిక తదితర అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఈ భక్తి సంగీత కార్యక్రమాల వల్ల మానసిక ప్రశాంతత పొందటమే కాకుండా సమాజంలో సనాతన ధర్మం పట్ల అవగాహన పెరుగుతుందని అన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు. కట్టుబోయిన కృష్ణ ప్రసాద్, నీలపాల దినేష్ యాదవ్, వీర్ల కృష్ణ, మద్దుకూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు



**తాడేపల్లిగూడెం, ఆగస్టు 3, నేటి శుభోదయ :**
తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో సోమవారం పీజిఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికిమున్సిపల్ కమిషనర్ యేసుబాబు ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్లు, ఆస్తి పన్ను, పెన్షన్లు, పారిశుద్ధ్యం తదితర సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించారు. కొన్ని ఫిర్యాదులపై వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.ప్రతి ఫిర్యాదును సకాలంలో పరిష్కరించి, ప్రజలకు మెరుగైన సేవ చేసి సత్వర న్యాయం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా చూడాలి అని కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
### -గద్దె క్రాంతి కుమార్




**విజయవాడ, ఆగస్టు 3, నేటి శుభోదయ :**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని రెట్టింపు స్థాయిలో అందిస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తోందని టీడీపీ యువనేత గద్దె క్రాంతి కుమార్ తెలిపారు.సోమవారం ఉదయం అశోక్ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇద్దరికి వైద్య ఖర్చులు నిమిత్తం గద్దె క్రాంతి కుమార్ సొంత నిధులు నుంచి 15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయాలను 7వ డివిజన్ కు చెందిన మేకల మధుకు 10 వేలు, 16వ డివిజన్ కు చెందిన వేముల రవికి 5 వేలు అందజేశారు.ఈ సందర్భంగా గద్దె క్రాంతి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిలిచిపోయిన అనేక సంక్షేమ కార్యక్రమాలను పునరుద్ధరించడమే కాకుండా, కొత్త పథకాల ద్వారా మహిళలు, యువత, రైతులు, వృద్ధులు, పేద కుటుంబాలకు నేరుగా లబ్ధి చేకూరేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టుకుంటూనే సంక్షేమానికి పెద్దపీట వేస్తూ హామీలను దశలవారీగా అమలు చేస్తోందని చెప్పారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు చేరేలా పారదర్శక పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం, అభివృద్ధి పనులతో పాటు సామాజిక భద్రతను కూడా బలోపేతం చేస్తోందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించి అభివృద్ధి, సంక్షేమాన్ని మరింత బలోపేతం చేసే కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని గద్దె క్రాంతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రత్నం రమేష్, పటమట సతీష్ చంద్ర, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ మైలమూరి పీరుబాబు, పెనుగొండ శ్రీనివాస్, రాజనాల పవన్ తదితరులు ఉన్నారు.

## ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతతో పరిష్కారించాలి వియంసి కమిషనర్ ధ్యానచంద్ర




**విజయవాడ, ఆగస్టు 3, నేటి శుభోదయ :**
ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతతో స్వీకరించి, క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఆయన ప్రజల వినతులను స్వీకరించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన కమిషనర్, గతంలో అందిన ఫిర్యాదుల పరిష్కార పురోగతిని శాఖాధిపతులతో సమీక్షించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, నగర పరిధిలోని ప్రతి సచివాలయంలో ప్రతి సోమవారం ఉదయం 9.30 గంటలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక తప్పనిసరిగా ప్రారంభం కావాలని, అక్కడికి వచ్చే ప్రజల వినతులను సకాలంలో స్వీకరించి సంబంధిత శాఖలకు పంపిస్తూ త్వరితగతిన పరిష్కారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు.మున్సిపల్ సేవల కోసం అందుబాటులో ఉన్న "పురమిత్ర" యాప్‌లో నమోదవుతున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యలను ఒక శాఖ నుంచి మరో శాఖకు బదిలీ చేస్తూ కాలయాపన చేయకుండా, సంబంధిత శాఖాధిపతులు స్వయంగా స్పందించి సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజలకు నాణ్యమైన సేవలు అందించగలమని పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 24 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో పట్టణ ప్రణాళిక శాఖకు సంబంధించిన అక్రమ నిర్మాణాలు, రోడ్ల ఆక్రమణలపై 5 ఫిర్యాదులు, ఇంజనీరింగ్ శాఖకు 6, ఎస్టేట్ శాఖకు 5, పబ్లిక్ హెల్త్‌కు 2, రెవెన్యూ శాఖకు 2, స్పెషల్ సెల్‌కు 2, పీఓ-యూసీడీకి 1, హౌసింగ్‌కు 1 ఫిర్యాదు అందినట్లు కమిషనర్‌కు వివరించారు.ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు స్వయంగా పరిశీలించి, సమస్య మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారం అందించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా, జవాబుదారీతనంతో, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఏ. రవీంద్రరావు, డాక్టర్ డి. చంద్రశేఖర్, కె. శకుంతల, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ (ఇన్‌చార్జి) డాక్టర్ గోపాల్ కృష్ణ నాయక్, చీఫ్ ఇంజనీర్ సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, పర్యవేక్షణ ఇంజనీర్లు చంద్రశేఖర్, కె. దుష్యంత్, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి. హరీష్, బయాలజిస్ట్ సూర్యకుమార్ నాయక్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాతపాడు సోలార్ ప్లాంట్ విద్యుదీకరణ విజయవంతం
### : ఏపీ సీపీడీసీఎల్ అధికారుల తనిఖీ పూర్తి

- **రెండు 500 కిలోవాట్ల (2 x 500 KW) సోలార్ ప్లాంట్ల విద్యుదీకరణ ప్రక్రియ విజయవంతం**



**విజయవాడ, ఆగస్టు 3, నేటి శుభోదయ :**
శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం (ఇంద్రకీలాద్రి) విద్యుత్ స్వయంసమృద్ధి లక్ష్యంగా చేపడుతున్న సోలార్ ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం పూర్తయింది. పాతపాడు గ్రామంలోని దేవస్థాన భూమిలో నెలకొల్పిన శ్రీ కనకదుర్గమ్మ వారి సోలార్ విద్యుత్ కేంద్రంలో రెండు 500 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన ప్లాంట్లు (2 x 500 KW = 1 Mega Watt) విజయవంతంగా విద్యుదీకరణ చేయబడ్డాయి.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (APCPDCL) ఉన్నతాధికారులు పాతపాడు ప్లాంట్‌ను సందర్శించి, విద్యుత్ ఉత్పత్తి, అనుసంధాన ప్రక్రియను సమగ్రంగా తనిఖీ చేసినట్లు ఈవో వికె శీనా నాయక్ తెలిపారు.ఏపీ సీపీడీసీఎల్ అధికారుల సమక్షంలో సోలార్ ఇన్వర్టర్లు, గ్రిడ్ అనుసంధాన వ్యవస్థను పరిశీలించి ప్లాంట్‌ను దిగ్విజయంగా విద్యుదీకరించారని, ప్లాంట్ నుండి ఉత్పత్తి అయ్యే మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు పంపించే ప్రక్రియలో భాగమైన అత్యంత కీలకమైన 'ఏబీటీ మీటర్ల' (ABT Meters) అమరిక పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయని ఈవో తెలిపారు.ఈ మీటర్ల ఏర్పాటు పూర్తికాగానే, ఇంద్రకీలాద్రి వినియోగం పోను మిగిలిన సోలార్ విద్యుత్‌ను నెట్ మీటరింగ్ విధానం ద్వారా అధికారికంగా గ్రిడ్‌కు సరఫరా చేయడం ప్రారంభమవుతుందని, దీని ద్వారా దేవస్థానానికి గణనీయమైన విద్యుత్ బిల్లుల ఆదా, ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలి
### : ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట, ఆగస్టు 03, నేటి శుభోదయ :**
ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేయాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నాయకులకు దిశానిర్దేశం చేశారు.స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో వెనకబడ్డ గ్రామాల క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా రివ్యూ చేసి మై టిడిపి యాప్ సర్వర్ పనితీరు, ఫీల్డ్ స్థాయి బాధ్యుల పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపుతో కూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారని చెప్పారు. ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యమని, తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు.నియోజకవర్గంలోని 72 వేల ఇళ్లను 45 రోజుల్లో పూర్తి స్థాయిలో కవర్ చేయాలని ఆదేశించారు. ఇప్పటికే 14 వేల ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్లను ఎలాంటి అలసత్వం లేకుండా వెంటనే పూర్తి చేయాలని సూచించారు.కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణి బాబు, కొత్త కొండబాబు, ఉంగరాల రాము, పిల్ల చంటిబాబు, గాజింగం సత్తిబాబు, గెద్దాడ సత్యవేణి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన బీపీటీ స్టీమ్ రైస్ కేవలం 52కే

**- పాయకాపురం రైతు బజార్‌లో ప్రత్యేక రైస్ కౌంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే బొండా ఉమా**




**విజయవాడ, ఆగస్టు 3, నేటి శుభోదయ :** సెంట్రల్ లోని 62వ డివిజన్ పాయకాపురం రైతు బజార్ లో గాంధీ నగర్ రైతు మార్కెట్ లో ఏర్పాటు చేసిన బీపీటీ స్టీమ్ రైస్ విక్రయ కేంద్రాన్ని సోమవారం ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా యుద్ధ వాతావరణం, అంతర్జాతీయ పరిస్థితులు, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల ప్రభావంతో బహిరంగ మార్కెట్‌లో బీపీటీ స్టీమ్ రైస్ ధర కిలోకు రూ.64–65 వరకు చేరిన నేపథ్యంలో, ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 150 రైతు బజార్లు, 500 రైస్‌మిల్ అవుట్‌లెట్లలో నేటి నుంచే బీపీటీ స్టీమ్ రైస్ విక్రయాలను ప్రారంభించినట్లు తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో రూ.64–65 ఉన్న నాణ్యమైన బీపీటీ స్టీమ్ రైస్‌ను ప్రభుత్వం కిలోకు కేవలం రూ.52కే ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఒక్కో కుటుంబానికి 10 కిలోల వరకు ఈ ధరకు బియ్యం కొనుగోలు చేసే అవకాశం కల్పించామని వివరించారు.విజయవాడ సెంట్రల్ లోని రైతు బజార్లలో కూడా ప్రత్యేక రైస్ కౌంటర్లను ఏర్పాటు చేయడం ద్వారా సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని ఉమా పేర్కొన్నారు.అధికారంలోకి వచ్చిన 24 నెలలుగా రైతు బజార్ల నిర్వహణను మరింత బలోపేతం చేస్తూ, నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందన్నారు. రైతు బజార్లను ప్రజలకు మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దుతూ, నాణ్యమైన ఆహార ధాన్యాలను తక్కువ ధరలకు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు.ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన బీపీటీ స్టీమ్ రైస్‌ను తక్కువ ధరకే కొనుగోలు చేసి కుటుంబ ఆర్థిక భారం తగ్గించుకోవాలని ఎమ్మెల్యే బొండా కోరారు. అవసరమైతే దీనికి హెడ్‌లైన్స్, సోషల్ మీడియా క్యాప్షన్, టీవీ స్క్రోల్ పాయింట్స్ కూడా సిద్ధం చేస్తాను.ఈ కార్యక్రమంలో అధికారులు, NDA ఓటమి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఈఎస్ఐ ఆసుపత్రిని 300 పడకల టెర్షియరీ కేర్ ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలి - ఎంపీ చిన్ని



**విజయవాడ, ఆగస్టు 3, నేటి శుభోదయ :** విజయవాడ గుణదలలో ఉన్న ఉద్యోగుల రాష్ట్ర బీమా (ఈఎస్ఐ) ఆసుపత్రిని 300 పడకల టెర్షియరీ కేర్ ఆసుపత్రిగా ఉన్నతీకరించడంతో పాటు అదే ప్రాంగణంలో ఈఎస్ఐసీ వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం లోక్‌సభలో నియమం–377 కింద ప్రత్యేక అంశంగా ప్రతిపాదించారు ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ 1968లో స్థాపించబడిన విజయవాడ గుణదాల ఈఎస్ఐ ఆసుపత్రి దాదాపు ఆరు దశాబ్దాలుగా పారిశ్రామిక కార్మికులు, ఉద్యోగుల రాష్ట్ర బీమా పథకం లబ్ధిదారులు, వారి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తోందన్నారు. ప్రస్తుతం ఈ ఆసుపత్రిలో 110 పడకలు మాత్రమే ఉండగా, మధ్య ఆంధ్రప్రదేశ్‌లోని ఎనిమిది జిల్లాలకు చెందిన సుమారు 2.88 లక్షల మంది బీమాదారులు, దాదాపు 10 లక్షల మంది ఆధారిత కుటుంబ సభ్యులు ఈ ఆసుపత్రి సేవలపై ఆధారపడుతున్నారని తెలిపారు. కొన్నేళ్లుగా ఈఎస్ఐ లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా పెరిగినప్పటికీ ఆసుపత్రి సామర్థ్యం మాత్రం అదే స్థాయిలో కొనసాగుతోందని ఎంపీ పేర్కొన్నారు. అవసరమైన సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో లేకపోవడంతో అనేక మంది రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేయాల్సి వస్తోందని, దీనివల్ల కార్మిక కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడటంతో పాటు చికిత్సలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు.సామాజిక భద్రతా నియమావళి– 2020 అమలుతో ఉద్యోగుల రాష్ట్ర బీమా పథకం పరిధి మరింత విస్తరించనున్న నేపథ్యంలో భవిష్యత్తులో నాణ్యమైన ఆరోగ్య సేవలపై డిమాండ్ మరింత పెరిగే అవకాశముందని ఎంపీ తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే ఆసుపత్రి మౌలిక సదుపాయాలను విస్తరించడం అత్యవసరమని పేర్కొన్నారు.విజయవాడ ఈఎస్ఐ ఆసుపత్రి ప్రాంగణంలో దాదాపు 25 ఎకరాల ఖాళీ స్థలం అందుబాటులో ఉందని, అదనపు భూసేకరణ అవసరం లేకుండానే ఆసుపత్రిని విస్తరించే అవకాశం ఉందని శివనాథ్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధునిక వైద్య సదుపాయాలతో కూడిన టెర్షియరీ కేర్ ఆసుపత్రిని నిర్మించాలని కేంద్రాన్ని కోరారు. ప్రస్తుతం ఉన్న 110 పడకల ఆసుపత్రిని 300 పడకల టెర్షియరీ కేర్ ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడంతో పాటు అదే క్యాంపస్‌లో ఈఎస్ఐసీ వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం మరియు ఉద్యోగుల రాష్ట్ర బీమా సంస్థ (ESIC) తక్షణ చర్యలు చేపట్టాలని ఎంపీ లోక్‌సభ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదన అమలైతే దాదాపు 13 లక్షల మంది ఈఎస్ఐ లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ తెలిపారు. అలాగే ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడాల్సిన అవసరం గణనీయంగా తగ్గుతుందని, అత్యవసర వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందుతాయని పేర్కొన్నారు.ఈఎస్ఐసీ వైద్య కళాశాల ఏర్పాటుతో వైద్య విద్యార్థులకు కొత్త అవకాశాలు లభించడంతో పాటు, వైద్యులు, నర్సులు, సాంకేతిక సిబ్బందికి ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎంపీ తెలిపారు. మధ్య ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య రంగ అభివృద్ధికి ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని, పారిశ్రామిక కార్మిక కుటుంబాలకు మెరుగైన ఆరోగ్య భద్రత కల్పించడంలో ఈ ప్రాజెక్టు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.పారిశ్రామిక కార్మికుల సంక్షేమం, నాణ్యమైన ఆరోగ్య సేవల విస్తరణ, వైద్య విద్య అభివృద్ధి లక్ష్యాలతో చేసిన ఈ ప్రతిపాదనపై కేంద్ర ప్రభుత్వం, ఉద్యోగుల రాష్ట్ర బీమా సంస్థ సానుకూలంగా స్పందించి, విజయవాడ ఈఎస్ఐ ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని ఎంపీ చిన్ని కోరారు. ఈ ప్రాజెక్టు అమలుతో మధ్య ఆంధ్రప్రదేశ్‌లోని లక్షలాది కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చేయడంతో పాటు, ప్రాంతీయ ఆరోగ్య మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం అవుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రజల మేలు కోసమే కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆలోచిస్తుంది

- **పెరిగిన బియ్యం ధరలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు**
- **బాలాజీ బాయిల్డ్ అండ్ రా రైస్ మిల్ వారి తగ్గింపు ధరలతో బియ్యం విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**





**కాకినాడ జిల్లా జగ్గంపేట, ఆగస్టు 03, నేటి శుభోదయ :** ప్రజల మేలు కోసమే కూటమి ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తోందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. పెరిగిన బియ్యం ధరలతో సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కోకుండా పౌర సరఫరాల శాఖ మంత్రి మనోహర్ ముఖ్యమంత్రికి నివేదించడం ఆయన వెంటనే సఫలీకృతం చేసి ఆగస్టు ఒకటో తేదీ నుండి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని రైతుబజార్లు, రైస్ మిల్ వారి ఔట్లెట్ల స్టోర్ల లోను ఏర్పాటు చేసి బయట మార్కెట్ కన్నా ధర తగ్గించి బియ్యం అమ్మకాలు చేపట్టిందన్నారు. సోమవారం ప్రముఖ పారిశ్రామికవేత్త, బాలాజీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత కొత్త బైరవకృష్ణ ఆధ్వర్యంలో శ్రీబాలాజీ బాయిల్ అండ్ రా రైస్ మిల్ ఏర్పాటుచేసిన సన్న బియ్యం అమ్మకం కేంద్రాన్ని టీటీడీ బోర్డు సభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో, రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం సహకారంతో ఒకేసారి 150 రైతు బజార్లు, 500 రైస్ మిల్లర్ల ప్రత్యేక కౌంటర్లలో బియ్యాన్ని తక్కువ ధరకే విక్రయించే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో బీపీటీ సూపర్ ఫైన్ బియ్యం కిలో రూ.65కు విక్రయిస్తుండగా.. ప్రభుత్వ విక్రయ కేంద్రాల్లో అదే బియ్యాన్ని రూ.52కే అందిస్తారని, బీపీటీ రా బియ్యాన్ని అంటే పచ్చిబియ్యాన్ని రూ.58 నుంచి ఎనిమిది రూపాయలు తగ్గించి 50 రూపాయలకే విక్రయిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, కొత్త హరికిషన్, కొత్త నిఖిల్, దాసరి సీతారామకృష్ణ,వేముల కొండ జోగారావు, సర్వసిద్ధి లక్ష్మణరావు, ముంద్రు ఎర్రబాబు, కొత్త రాము, గల్లా శ్రీను, ఎమ్మార్వో రమేష్, ఆర్ ఐ మంగపతి నాయుడు, సెక్రటరీ శివ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



**అనంత పురం, జూలై 03, నేటి శుభోదయ :** కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలన పైన డోర్ టూ డోర్ కార్యక్రమం అనంతపురం 29 వ డివిజన్ 156 వ బూత్ నందు క్లస్టర్ ఇంచార్జ్ సరిపూటి రమణ ఆధ్వర్యంలో సాయినగర్ నందు జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధులు గా రాష్ట్ర ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ మౌలానా పాల్గొని ప్రజల తో మాట్లాడుతూ జగన్ సైకో పరిపాలనలో రాష్టంలో విధ్వంసపాలన జరిగింది. మైనారిటీ లు అణిచివేతకు గురిఅయ్యారు. నేడు చంద్రబాబు పాలన లో మైనార్టీలకు అనేక రంగాలలో ప్రాధాన్యత కల్పించారు. ముస్లిం మైనారిటీలకు సముచిత న్యాయం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా మైనారిటీ అధ్యక్షులు సాలర్ బాషా జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ కుమార్ కో క్లస్టర్ రజాక్ యూనిట్ ఇంచార్జ్ మున్వర్, బూత్ ఇంచార్జ్ రఫీ, నాయకులు ఇస్మాయిల్ ఇషాక్ హాజీ జిలన్ నాగరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్. జాఫర్ సాధిక్ ను సత్కరించిన డా. ఏ.శ్రీధర్



**విజయవాడ, ఆగస్టు 3, నేటి శుభోదయ :** విజయవాడ నగర పాలక సంస్థ క్రీడా విభాగం పరధిలోని రాణి గారి తోట జిమ్ లో జిమ్ కోచ్ గా విధులను నిర్వర్తించుచున్న మహమ్మద్. జాఫర్ సాధిక్ ఈ నెల 2 న భీమవరం లో జరిగిన మూడు అంతర్ జిల్లాల శరీర సౌష్టవము & బాడీ బిల్డింగ్ పోటీలలో మన జిల్లా నుండి పాల్గొని రెండు బంగారు పతకాలను సాధించినందుకు, డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ వారు అతను పలు విజయాలను సాధించాలని కోరుకుంటూ కృష్ణలంక పరిసర ప్రాంత యువతకు నగర పాలక సంస్థ జిమ్ లలో మంచి శిక్షణ ఇచ్చే కోచ్ గా ఆదర్శంగా నిలవాలని విజయవాడ నగర పాలక సంస్థ డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ డా. ఏ. శ్రీధర్ సత్కరించారు.

# శ్రీ కనకదుర్గమ్మ వారికి లక్ష్మీ కాసుల హారం విరాళంగా అందజేత



**విజయవాడ, ఆగస్టు 3 , నేటి శుభోదయ :** శ్రీ కనకదుర్గమ్మ వారికి సోమవారం 108 గ్రాముల బరువు గల సుమారు 17 లక్షలు విలువ చేసే లక్ష్మీ కాసుల హారాన్ని విజయవాడ లబ్బీపేట కు చెందిన దొండేటి ఐశ్వర్య జ్యోతి కుటుంబ సభ్యులు ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిషోర్ కుమార్ ను కలిసి విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించి, వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి, అమ్మవారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,“D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .